THE ANDHRA PATRIKA, MADRAS

పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER . DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1

Regd. No M 1118 సంపుటం 37. సంచిక నెం. 231 విక్రమ సం॥ కార్తీక శు॥ చతుర్దశి గురువారం 23-11-1950 విడివత్రిక వెల 1 అణా.

భారతజాతీయ కాంగ్రెస్‌లో హైద్రాబాద్ కాంగ్రెస్‌కు స్థానం

అధిష్ఠానవర్గ నిర్ణయం

రుసుము చెల్లించే సభ్యత్వ పునరుద్ధరణ

రాష్ట్రకాంగ్రెసు సంఘాలకు 'ప్రదేశ కాంగ్రెస్ కమిటీలని' కొత్త పేరు

న్యూఢిల్లీ, నవంబరు 22 కాంగ్రెసు సభ్యులుగా చేరేవారిదగ్గ ర్నుంచి ఏటా రూపాయి చొప్పున సభ్యత్వరుసుము వసూలు చేయాలని కాంగ్రెసు కార్యవర్గం ఈవేళ నిర్ణయించింది హైద్రాబాదు సంస్థాన కాంగ్రెసును భారతజాతీయ కాంగ్రెసుతో అనుబంధ సంస్థగాచేసి 'ప్రాదేశిక కాంగ్రెస్'గా పరిగణించడానికి నిర్ణయించారు

కాంగ్రెసు కార్యవర్గం ఈవేళ ప్రొద్దున సర్దార్ పటేల్ నివాసంలో రాష్ట్రపతి బాబు పురుషోత్తమదాస్ టాండన్‌గారి అధ్యక్షతన సమావేశమై 2 గంటలసేపు వివిధ విషయాల గురించి చర్చ జరిపింది చందాపద్ధతి పునః ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనకు కార్యవర్గంలో అధిక సంఖ్యాకులు అమోదించారు

కార్యవర్గం చేసిన ఈ నిర్ణయాన్ని మళ్లీ అఖిలభారత కాంగ్రెసు సంఘం మీదా ఆమోదించవలసి ఉంది కాంగ్రెసు నిబంధనావళికి సవరణలు సూచించగలందులకు కార్యవర్గం లోగడ ఒక సబ్ కమిటీని నియమించింది

ఈ సబ్‌కమిటీ చేసిన ప్రతిపాదనలను పరిశీలించడానికి కార్యవర్గం ఈవేళ ప్రధానంగా సమావేశమైంది.

రాష్ట్రకాంగ్రెసు కమిటీలను ఇకనుంచీ "ప్రదేశకమిటీలు" అని పిలవాలనీ, ఇంతవరకు భారత జాతీయకాంగ్రెసుకు పెలుపలగా ఉన్న హైద్రాబాదులో సైతం త్వరలోనే ఒక ప్రదేశ కాంగ్రెసు కమిటీని పెలకొల్పాలనీ కూడా కార్యవర్గం నిశ్చయించింది ప్రొద్దున జరిగిన 3 గంటల సమావేశంలోనూ 8 నిబంధనలను మాత్రమే కార్యవర్గం సమీక్షించేయగల్గినది ఈ మూడు నిబంధనలు భారతజాతీయ కాంగ్రెసు లక్ష్యానికీ, జాతీయ కాంగ్రెసులో అంతర్భాగాలుగా ఉన్న కమిటీలకు, కాంగ్రెసు కమిటీల ప్రాదేశిక సరిహద్దులకు సంబంధించినవి నిబంధనావళిపై చర్చ ప్రారంభించి దాని మీద చర్చ ఇంకా పూర్తికాక ముందే సమావేశాన్ని మధ్యాహ్నం 3-30 గం కు వాయిదా వేయటం అయింది

కాంగ్రెసు సభ్యులవద్ద మళ్లీ సభ్యత్వ రుసుము వసూలు చేయటం ప్రారంభించాలని కార్యవర్గం ఇప్పుడు నిశ్చయించటంబట్టి, ఒక విషయం తేలతోంది ఆర్థికంగా కేంద్ర కాంగ్రెసు వ్యవస్థా నిర్వహణ దృష్ట్యాకూడా చందాలు వసూలు చేయకపోవటంవల్ల చాలా చిక్కులు కలిగాయి, మళ్లీ పాతపద్ధతి పునఃప్రవేశ పెట్టటంవల్ల యీ చిక్కులు కొంతిగాకపోతే కొంతిగ్గా తీరకపోయని కాంగ్రెసు కార్యవర్గం అభిప్రాయపడుతోందని స్పష్టం ఇక సభ్యత్వ రుసుము బాలుగు అణాలు మాత్రమే ఉండేది, ఇప్పుడది రూపాయికి పెంచబడింది అసలు ఈసభ్యత్వ

3-వ పేజీ చూడుడు

సమితికి టిబెట్ ఫిర్యాదు

అందినట్లువార్త

షకాబా ప్రకటన

కాలింపాంగు, నవంబరు 21 ఐక్యరాజ్యసమితికి టిబెట్టు చేసుకొన్న విజ్ఞప్తి అందినట్లులేక్ సక్సెస్ నుంచి తనకు లాంఛన ప్రాయమైన వర్తమానం వచ్చినట్లు టిబెట్టు ఆర్థిక కార్యదర్శి సెపాన్ షకాబా యివాళ యిక్కడ తెలియచేశాడు. ఈ విజ్ఞప్తిని భద్రతామండలినభ్యులకు పరిశీలనార్థం అందజేయడమైందనికూడా ఆయన అన్నాడు

సమితికి వెళ్లనున్న వ్యక్తిత్రయం కాయ బారవ్వం 'త్వర'లోనే కాలింపాంగుకు రానున్నారనీ, ఆ వర్గంవారు ఈపాటికే లాసా వదిలారనీకూడా ఆయన చెప్పాడు పరిగ్గా ఏ తేదీన వస్తారోమాత్రం చెప్పలేకన్నాడు.

టిబెట్టుకు అధ్యాత్మిక, అధికారాతీత అధిపతిగా పరిలామా పర్యాధికారాలూ వహించిన పంచన్ టిబెట్టు వాయకుడు ధ్రువపరిచాడు. పరిలామా పర్యాధికారాలూ స్వీకరించడంలో 72 ఏండ్ల వృద్ధుడు—టిబెట్టారింపోచే అనే టిబెట్టు సన్యాసి తన రీజెంటు పదవి నుంచి విరమించుకొన్నారు.

మంచూరియా - కొరియా

సరిహద్దులో తటస్థ ప్రాంతం

అమెరికా, బ్రిటన్ ల ఆలోచన

వాషింగ్టన్ నవంబర్ 21: మంచూరియా సరిహద్దులో కొరియా, మంచూరియాలమధ్య ఒక తటస్థప్రాంతాన్ని నెలకొల్పే విషయమై అమెరికా, బ్రిటన్ ప్రభుత్వాలమధ్య ప్రతిపాదన ఏర్పడ్డ దన్న వదంతులను ఇక్కడి ఉన్న ఉభయప్రభుత్వాల ఉద్యోగులు ఖండించారు సైద్ధాంతికంగా లేకపోయినా, ఒక తటస్థ ప్రాంతాన్ని కమ్యూనిస్టు చైనా కొరియాలమధ్య నెలకొల్పాలన్న విషయంమీద వాషింగ్టన్‌లోనూ, లండన్‌లోనూ చర్చలు ఇంకా సాగుతున్నవని ఈఅధికారులు వివరించారు.

ఈ తటస్థ ప్రాంతం అర్థంగా యాలూ నదికి దక్షిణ తీరానే, లేకపోతే నదికి రెండు వైపులా కూడానో, ఉండవచ్చునట

ఇంతవరకూ నిర్ణయం జరగలేదనీ, అంతా మాత్రాన అమెరికా, బ్రిటన్లకు విభేదాలు వచ్చినవని భావించకూడదనీ వీళ్లు అంటున్నారు

చైనావైఖరి ఏమిటి?

ఈవారంలో లేక్ సక్సెస్‌కి రాబోతున్న కమ్యూనిస్టు చైనా ప్రతినిధివర్గపు వైఖరిఎట్లా ఉంటుందో చూడాలని అమెరికా బ్రిటన్, తదితర ప్రతినిధివర్గాలు ఎదురు చూస్తున్నవని ఈ అధికారులు తెలియజేశారు. చైనా ప్రతినిధివర్గం సమితిమీద నిప్పులు చెరుగుతూ కొరియాసమస్య శాంతియుత పరిష్కారానికి తప్పదని ధోరణి ప్రదర్శిస్తే తటస్థప్రాంత ప్రతిపాదన చేయబడదని వీళ్లు అంటున్నారు అమెరికాకు కానీ, ఐక్యరాజ్యసమితికి కానీ చైనామీద దాడిచేసే ఉద్దేశం లేదని హామీ ఇవ్వటానికి తటస్థ ప్రాంత ప్రతిపాదన అనివాళ్లు అంటున్నారు

కొరియా తూర్పుతీరంలో యాలూ నదీ ముఖద్వారానికి దగ్గర ఇటు కంటే తటస్థప్రాంతాన్ని నెలకొల్పే విషయమై ఇంకా ఆలోచన జరగటం లేదని వాళ్లు తెలియజేశారు.

కొరియా తూర్పు రంగంలో మిత్రసేనల విజయం

టోక్యో, నవంబరు 22: ఉత్తర కొరియా తూర్పుతీరంలో పోరాడుతున్న దక్షిణ కొరియా కాపిటల్ డివిజన్ ఈ వేళ హంగ్నిమ్ రేవుపట్టణానికి 15 మైళ్లు దక్షిణంగా తేరి నది హంగ్నిమ్‌కి 3 మైళ్లు వాయవ్యంగా ఉన్న నాన్ అనే పట్టణంమీదికి తన సేనలు పెడుతున్నవి.

కమ్యూనిస్టులు వెనక్కి తగ్గిపోతూ అటే ప్రతిఘటన నివ్వటంలేదు.

ఈ దక్షిణ కొరియన్ కాపిటల్ డివిజనుకు 50 మైళ్లు పడమరగా మధ్యరంగంలో అమెరికన్ 7-వ డివిజన్ మంచూరియా సరిహద్దులో ఉన్న హ్యోసాంజిన్ నగరంలోకి నిన్న మే ప్రవేశించింది అయితే సరిహద్దుగా యాలూ నది వెంబడి పటిష్టపక్షపు కాపలా, ఎడమ పక్కకు కానీ విస్తరించటానికి ఈ సేనలు ప్రయత్నించ లేదు కాని దానికి ఎడమ పక్కన ఉన్న మొదటి కాపాదళ పటాలం ఈ డివిజన్‌ని కలుసుకునే నిమిత్తం హోసిన్ రిజర్వాయర్ వెంబడి 7మైళ్ల వరకూ గస్తీ దళాలను పంపినది

7వ డివిజన్ మంచూరియా సరిహద్దులకు చేరటంవల్ల ఈ కొత్త కొరియాలో బలిష్ఠమయిన కమ్యూనిస్టు సైన్యం చిక్కుబడినట్లు తెలుస్తున్నది.

ఈ కొత్త దిక్కున కొరియా మంచూరియాలకు సరిహద్దుగా లేక్సెన్ నది ఉన్నది ఈనదికి రెండువైపులా బలమయిన చైనీస్ సేనలు ఉన్న వనీ, మంచు అడ్డపడకుండా ఉంటే సరిహద్దు పట్టణం హోర్జాంగ్ మంచి అవి ముందుకు కదచ్చునని తెలుస్తున్నది. ఈకొత్త మూలన అంతా ఉత్తరకొరియన్ల ప్రతిఘటన మాత్రమే కనిపిస్తున్నది

వాయవ్య కొరియాలో కమ్యూనిస్టులు ఇక నిలబడి రక్షణ పోరాటాలు సాగించేట్లు కనిపిస్తున్నది పాక్సాన్‌కి ఉత్తరంగా ఉన్న పేచాన్ నుండి హ్యూబాన్ వరకూ వారి రక్షణ శ్రేణి ఉన్నది హ్యూబాన్ దగ్గరవాళ్లు బలాలను కేంద్రీకరిస్తున్నారు ఉన్సాన్‌కి పైన ఉన్న ఓంజాంగ్ ప్రాంతంలో నూ, హ్యూబాన్‌లోనూ చైనీయులే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఉత్తరకొరియన్ల కొత్తరాజధాని పియాంగ్‌యాంగ్ దగ్గర రహదార్లన్నిటికీ వాళ్లు అటంకాలు ఏర్పాటు చేస్తున్నారని తెలుస్తున్నది.

మిత్రసేనలు చాలా జాగ్రత్తగా ఆగ్రశ్రేణిని నడిపిస్తున్నవి త్వరపడి పడితే కమ్యూనిస్టుల పోట్లుకు అగ్రదళాలు నిర్మూలనకా పచ్చును కనుక అని ఈ జాగ్రతను తీసుకుంటున్నవి

రైల్వే కేంద్రంపై గెరిల్లా దాడి

మిత్రసేనలకు 150 మైళ్ళు దక్షిణంగా, హ్యాంగ్యాంగ్‌కి 100 మైళ్లు ఆగ్నేయంగా ఉన్న రైల్వేకేంద్రం చోర్‌వాన్‌మీద ఒక డివిజన్ పరిమాణంలోఉన్న గెరిల్లాలు దాడిచేశారు. ఒకరోజల్లా పోరాడినమీదట దాడిని తిరగగొట్టామని దక్షిణకొరియన్ అధికారులు ప్రకటించారు

ఇండియా విభజన ఖండించేవారికి శిక్ష

పాకిస్తాన్ కొత్తచట్టం

కరాచీ, నవంబరు 22: ఇండియా విభజనను ఖండించేవారికి, పాకిస్తాన్‌లోని ఏ ప్రాంతమైనా ఇతర దేశాలలో కలియాలని వాదించేవారికి 10 సంవత్సరాల కారాగార వాసానికు, జరిమానా విధించడానికి అధికారమిస్తూ పాకిస్తాన్ పార్లమెంటు ఒక చట్టం చేసింది

కాశ్మీరు పాకిస్తాన్‌లో ఒక భాగమనిపాకిస్తాన్ వాదిస్తున్నది. (గ్లోబ్)

బీర్గంజ్‌లో నేపాల్ ప్రభుత్వ సైనిక పరిపాలన

పశ్చిమరంగంలో ప్రజాసేనల విజయాలు

రాక్సాల్, నవంబర్ 21 తాము తిరిగి ఆక్రమించుకున్న బీర్గంజ్ పట్టణంలో నేపాల్ ప్రభుత్వం సైనిక పరిపాలనను ప్రవేశ పెట్టింది. పౌర పరిపాలనా వ్యవస్థ మళ్లీ ఏర్పడే వరకూ ఇది అమల్లో ఉంటుంది

బీర్గంజ్‌లో కాపలాకట్టుదిట్టాలు ఎక్కువగా ఏర్పాటు చేయబడ్డవి అధికారులు నగర మంతటినీ గాలించి, కాంగ్రెస్ పాలు భూతి పరులను వందమందిని నిర్బంధించినట్లు ఇక్కడికి వార్తలు వచ్చినవి

ప్రభుత్వ పేషాని ఎన్ రాజ్ మంపేర్ విలేఖరులతో గోష్ఠి ఏర్పాటు చేశాడేకాని, భారతీయ విలేఖరులు మాత్రం నగరంలోకి ప్రవేశించ టానికి అనుమతించ బడలేదు. బీర్గంజ్‌ని కాపాడేటి కలిపే వంతెన దగ్గర సైనికులు నిలబడ్డి, అనుమతి లేనివారిని బీర్గంజ్ వెళ్లకుండా అడ్డగిస్తున్నారు. నగరం పాడుపడ్డదానల్లే ఉన్నది

ప్రజాసేనల విజయం

తూర్పు పశ్చిమ రంగాలనుంచి వరాసరి వార్తలేవీ రాకపోవటంలేదుకాని, పాట్నాలో ఉన్న నేపాలీ కాంగ్రెస్ వర్గాలు మాత్రం, ప్రజాసేనలు ఈ వేళ బీర్గంజ్‌కి 50 మైళ్లు వాయవ్యంగాఉన్న ఝువానీ పట్టణాన్ని ఆక్రమించు కున్నవని తెలియజేశారు ఈ పట్టణం చిత్వన్ జిల్లాకు ముఖ్యం రాష్ట్రీయ ఉత్తరపుగట్టున ఉన్నది. పట్టణాన్ని ప్రజాసేనలు వదిలేశేకుండా పట్టుకున్నవనిత్రిప్ప ఇతర వివరాలేమీ తెలియటం లేదు. ఇది ఖట్మాండూకి నైరృతిగా తిరగేసినట్లు 85 మైళ్ళ దూరాన ఉన్నది జనాభా 8 వేలు

ఖట్మాండూకి 170 మైళ్లు నైరృతిగా ఉన్న ఝూపామీద ఆదివారంనాడు 200 మంది తిరుగుబాటుదార్లు దాడి చేయగా ప్రభుత్వ సైన్యం తరిమి వేసినదని ఢిల్లీలో నేపాల్ రాయబారి కార్యాలయం ప్రకటించింది

నిన్న బీర్గంజ్ దగ్గర జరిగిన పోరాటంలో 20 మంది ప్రజాసైనికులు మరణించినట్లు తెలుస్తున్నది. పార్వతీపూర్ వంతెనదగ్గర చిక్కుపడి పోయిన ప్రజాసైనిక దళ పుదళ వాయి పూరణేసింగ్ బీర్గంజ్ ప్రాంతంలో సురక్షితుడుగా ఉన్నట్లు తెలిసినదికాని మిగిలిన వారి సంగతి తెలియటం లేదు

నాయకుల కొత్తవ్యూహం

రాక్సాల్, నవంబరు 21 బీరంజ్‌లో నేపాల్ కాంగ్రెసు సైనిక వాయకులుతమతాత్కాలిక ప్రభుత్వస్థితిమును పెలకొల్పిరి ఇది నేపాల్ ప్రభుత్వ సేనల వశమైనదే అందువల్ల ఇప్పట నేపాల్ కాంగ్రెసు నాయకులు గతరాత్రి ఎక్కడికో తరలిపోయిరి ఎవరికీ వెళ్ళిరో తెలియగు కొత్తవ్యూహమును పన్నుటకై వారిలోవారు సమాలోచనలు చేయుటకై వెళ్ళిరి అలాగే హిందుస్థానులో పనిచేసియుండిన పురాణసింగుగారు పర్వాణీపూరువద్ద కాంగ్రెసుపక్ష సేవలను నడిపించుచున్నారు బీర్గంజ్‌కు ఉత్తరముగాఉన్న సేనలు నేపాలు ప్రభుత్వసేనలను ఎదిరించి పోరాడుచుండెను అవసరమయితే పురాణసింగు తనసేనను పర్వాన్యూగ నుండి అరణ్యాలలోకి తీసికొని పోగల్గెను బీర్గంజ్‌లోని కాంగ్రెసుపక్ష సేన తాలూకు ఆయుధములు శత్రువుల చేతులలో చిక్కలేదు

విలేఖరులకు ప్రాణగండం

రాక్సాలు నవంబరు 21 బీర్గంజ్ తిరిగి నేపాళ ప్రభుత్వ సేనల వశమైనతర్వాత, బీర్గంజ్ చూడవలెనని ,భారతీయ పత్రికా విలేఖరులు ఏడుగురు బీర్గంజ్ వెళ్లిరి వీరిని ప్రభుత్వసేనలు నగరములో తిరుగుచున్నప్పుడు చూచి కాంగ్రెసుపక్షమువారని నిర్ణయించి తుపాకులు పైకెత్తి కాల్చివేయుటకు సిద్ధమైరి అసమయములో పటాలపు కెప్టెన్ వచ్చి వారిని గుర్తించి వారిపై తుపాకులను కాల్చకుండా నివారించి వారిని రక్షించెను ఒక పత్రికా విలేఖరిని తుపాకి నుడెముతో సైనికులు కొడిచిరి

ఎగుమతి వ్యాపారాభివృద్ధి

ధాన్యం దిగుమతికి తగిన విదేశీ ద్రవ్యం వున్నదని పార్లమెంటులో దేశముఖ్ వివరణ

న్యూఢిల్లీ నవంబరు 22 పచ్చీ సంవత్సరం విదేశాల నుండి అదనంగా ఆహార ధాన్యములను దిగుమతి చేసుకొనుటకు, తగినంత విదేశ ద్రవ్యం ఉన్నదని ఆర్థికమంత్రి సి డి దేశముఖ్ నేడు పార్లమెంటులో ప్రకటించారు

డా॥ ఆర్ యస్ సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తు, భారతదేశ ఎగుమతి దిగుమతి వ్యాపారం గురించి దేశముఖ్ యిలా చెప్పారు.

1949 అక్టోబర్ లగాయతూ 1950 సెప్టెంబర్ వరకూ, డాలర్ ప్రాంతాల నుండి 115.31 కోట్ల రూపాయల కిమ్మతుగల వస్తువులను దిగుమతి చేసుకొన్నాము 234 64 కోట్ల రూపాయల కిమ్మతుగల వస్తువులను ఎగుమతి చేశాము హాంగ్ యీ వ్యాపారంలో 9 58 కోట్ల రూపాయల మిగులు వచ్చింది

క్రిందటి సంవత్సరం అనగా 1948 అక్టోబర్ నుంచి 1949 సెప్టెంబర్ వరకు 124 54 కోట్ల రూపాయల కిమ్మతుగల వస్తువులను దిగుమతి చేసుకొని 91 93 కోట్ల రూపాయల కిమ్మతు గల వస్తువులను ఎగుమతి చేశాము 32 61 కోట్ల రూపాయలు లోటు వచ్చింది

8 వ పేజీ చూడుడు

డిసెంబరు మొదటి పక్షంలో ఆంధ్ర కాంగ్రెస్ ఎన్నికలు

కార్యక్రమాన్ని ఢిల్లీనుండి పాటిల్ గారు ప్రకటించేసూచన

విజయవాడ, నవంబరు 22 . ఆంధ్రలో కాంగ్రెసు ఎన్నికల నిర్వహణ ప్రత్యేకాధికారి ఎస్ కె. పాటిల్‌గారు రాష్ట్ర కాంగ్రెసులోని మిగిలిన 150 స్థానాలకు డిసెంబరు మొదటి పక్షంలో ఎన్నికలు జరుపుటకు అంగీకరించారు కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారితోను ఎన్ జి రంగాగారితోను సంప్రదించిన అనంతరం పాటిల్‌గారు ఢిల్లీ నుండి ఎన్నికల కార్యక్రమం ప్రకటిస్తారు.

బొంబాయిలో పాటిల్ గారిని కలుసుకొని నేడు విజయవాడ తిరిగివచ్చిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యాలయ కార్యదర్శి కె. ఎల్ సింహాగారు యీవిషయాన్ని తెలియజేశారు ఎన్నికల కార్యక్రమం ప్రకటితమయిన అనంతరం, ఎన్నికలు నిర్వహించుటకుగాను మహాశక్తిగా కొంతిమంది వలంటీర్లతో విజయవాడ వస్తారని కూడ సింహాగారు చెప్పారు

ఈసందర్భంలో పార్లమెంటులో కొంతమంది ఆంధ్రసభ్యులు కాంగ్రెసు అభ్యర్థులైన పురుషోత్తమదాస్ టాండన్ గారిని దర్శించి, తాముఎన్నికలలో పాల్గొనుటకు వీలగునట్లుగా ఎన్నికలను వాయిదావెయ్యవలసిందని కోరినట్లు తెలుస్తున్నది అయితే టాండన్‌గారు దీనికంగీకరించలేదుడిసెంబరు మొదటి పక్షంలో నే ఎన్నికలు జరగవలెనని నిర్ణయించబడింది (యూ పి)

ఢిల్లీనుండి ప్రకాశంగారి ఆగమనం

మద్రాసు, నవంబరు 22 మద్రాసు పూర్వపు ప్రధాని ప్రకాశంగారు నేటి మధ్యాహ్నం 8 గంటలకు ఢిల్లీ నుండి తిరిగి వచ్చారు వారిని 'ఆంధ్రపత్రిక' ప్రతినిధి కలుసుకోగా తాను స్వంతపనిమీద ఢిల్లీ వెళ్లినానని, కాంగ్రెసు హైకమాండు వారిని గాని పటేల్ గారిని గాని చూడలేదనీ, ప్రకాశంగారు అన్నారు కృపలానీని కలుసుకోన్నామనీ, కిద్వాయ్‌ని చూచుటకు వెళ్ళామనీ అన్నారు

మద్రాసు శాసనసభలో మీరు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందని శాసనసభా కాంగ్రెసుపార్టీ యిచ్చిన ఆదేశాన్నిగురించి మీఅభిప్రాయం ఏమిటని అడుగగా, కేవు తెలియగలదన్నారు

జపాన్ పాలనసంఘానభకు రష్యా హాజర్

టోక్యో, నవంబర్ 22 జపాన్‌లో మిత్రరాజ్య పాలనసంఘం నేడుజరిపిన సమావేశానికి రష్యాప్రతినిధి హాజరైనాడు అరుసెలు పాటు సమావేశాన్ని బహిష్కరించిన తరువాతి రష్యన్ ప్రతినిధి సమావేశానికి రావటం ఇదిరెండవసారి

110 ఏండ్ల వయస్సుగల స్త్రీ మృతి

జోహాన్స్‌బర్గ్, నవంబరు 22 పాచ్ ఫాటూమ్‌లో ఇటీవల ఒక ఆఫ్రికన్ స్త్రీ మరణించింది మృతి చెందిన సమయానికి ఆమె వయస్సు 110 సంవత్సరాలని తెలుస్తున్నది.

హంపీశిథిలాలు

మద్రాసు, నవంబరు 21: ప్రాచీన విజయనగర సామ్రాజ్య కీలకమైన హంపీ శిథిలాలను వెంటనే చక్కబాటుచేయవలసిందిగా కర్నూలుజిల్లా సంస్కృతి సమాజకార్యదర్శియైన పండిత డి వి సుబ్బారావుశాస్త్రిగారు కేంద్ర విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాదుగారికి ఒక విజ్ఞప్తిని అందజేశారు.

గంటల పంచాంగం

విక్రతి సం॥ కార్తిక శు॥ చతుర్దశి 1950 నం॥ నవంబరు 23 గురువారం
శు॥చతుర్దశి సా 6-12 ధర రా 8 38 శేర్ల్యం 6-14 కు
శు॥పూర్ణిమ నవంబరు 24 శుక్రవారం
శు॥ పూర్ణిమ రా 8 44 కృ రా 11-31 వర్జ్యం ప 10-2 ల 11-50 కు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర, యప్రియము తనమనంబున కగు దా నొరులకునవి సేయకునికి పరాయణము పరమధర్మపథముల కెల్ల
(మహాభారతము)

విక్రతి సం॥ కార్తిక శు॥ చతుర్దశి
గురువారం

సమితి రాజకీయ సంఘ నిర్ణయము

తమకు అత్యంత ప్రధానమని ఎంచిన రెండు సమస్యలపైనను మలాన్ ప్రభుత్వము సాగించిన పోరాటమునందు ఘోరమైన పరాజయమును పొందెను శ్వేత రాజ్యములు ప్రచ్ఛన్నముగ దక్షిణాఫ్రికా విజయమునకు తోడ్పడి నప్పటికిని ప్రయోజనము లేకపోయెను. ఈ రెండు విషయములలోను భారతప్రభుత్వము అనుసరించిన విధానమును 'నాగరిక' ప్రపంచము హర్షించినది నైరృతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికాలో అంతర్భాగముగ కలుపుకొనవలెనని యూనియన్ ప్రభుత్వము చేసిన ప్రయత్నములను ప్రపంచ న్యాయస్థానము ఖండించెను. నైరృతి ఆఫ్రికా స్థితిగతులకు సంబంధించిన వివరములను దక్షిణాఫ్రికా ప్రభుత్వము సమితికి నివేదించు చుండవలసిన దేనని హేగ్ న్యాయస్థానము తీర్పు నిచ్చెను.

ఇపుడు దక్షిణాఫ్రికా ప్రభుత్వము అచటి భారతీయులపై ప్రయోగించుచున్న జాతి విచక్షణ విధానమును ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘము ఖండించెను మలాన్ ప్రభుత్వము సంకల్పించిన 'మాలపల్లె' బిల్లు అమలు జరుపుటను నిలిపివేయ వలెనని సమితిరాజకీయ సంఘము ఆదేశించుటతో త్రైపాక్షిక సంప్రతింపులలో భారత ప్రభుత్వము పాల్గొనవలసి యున్నది. ఈ సంప్రతింపులు జరుపుచు మలాన్ ప్రభుత్వము "మాలపల్లె" బిల్లును శాసనము చేసి అమలు జరుపుటకు భారత, పాకిస్తాన్ ప్రతినిధి వర్గములకు తెలుపకనే ప్రయత్నము చేసెను

భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో సంప్రతింపులుజరుపుచు ఈ 'మాలపల్లె' శాసనమునుగురించి ఏమీ చెప్పక పోవుటను భారత ప్రభుత్వము ఆక్షేపించెను. ఆ శాసనమును అమలు జరుపుటను నిలిపినగాని, ఈ త్రైపక్ష సంప్రతింపులలో పాల్గొనుట వలన ప్రయోజనము ఉండదని భారతప్రభుత్వము స్పష్టముచేసెను మలాన్ ప్రభుత్వము అట్టి చర్య తీసుకొనువరకు సమితి సర్వసభ్య సమావేశ తీర్మానానుసారము త్రైపక్షసంప్రతింపులలో తాము పాల్గొనజాలమని, ఈ పరిస్థితిని సమితి సర్వసభ్య సమావేశము తిరిగి విచారించవలెనని భారత ప్రభుత్వము కోరియుండెను భారత ప్రభుత్వకోరిక సబబైనదని, సహేతుకమైనదని సమితి రాజకీయ సంఘ తీర్మానము ధ్రువపరచుటెగాక, ప్రాక్-పశ్చిమ సామరస్యమని ఘోషించు పాశ్చాత్య రాజ్యముల వైఖరి, ఇట్టి ముఖ్యసమస్యలపై ఎట్లుండునో కూడ వెల్లడిచేసినది.

రాజకీయ సంఘమునందు తీర్మానము నెగ్గుటకు లభించిన మూడింట రెండువంతులవోట్లు సర్వసభ్య సమావేశమునందు లభింపకుండ చేయవలెనని దక్షిణాఫ్రికా మిత్రులు చేయుచున్న ప్రయత్నములు ఫలించిన ప్రాక్-పశ్చిమ సామరస్యము ఎన్నటికిని సాధ్యముగాకుండ పోవును రిష్యా సమితి అధిక 'మెజారిటీ' తో చేసిన నిర్ణయములను పాటించుట లేదని, అట్టి అననుకూల నిర్ణయములను వీటో చేయుచున్నదని పశ్చిమ రాజ్యములు ఇంతవరకు ఆరోపించుచుండెను ఇప్పుడు వారి విధానము అందుకు భిన్నముగలేదు సమితి సర్వసభ్య సమావేశము రాజకీయోప సంఘము తీర్మానించినట్లె తీర్మానింపకున్న ఆసియా రాజ్యములకు నేటి సమితి నాయకత్వమునందు అసంతృప్తి ప్రబలును పశ్చిమరాజ్యములు, ప్రాచ్య దేశములను రష్యాకు సన్నిహితము కాకుండ చేయవలెనని జరుపు ప్రయత్నములన్నియు విఫలమగును.

ఆంధ్రరాష్ట్ర తీర్మానం

అసెంబ్లీలో కాళేశ్వరరావుగారు ప్రతిపాదిస్తారు

మదరాసు, నవంబరు 21 అసెంబ్లీ స్పీకరు యీదినవు తీర్మానమును శ్రీఅయ్యదేవర కాళేశ్వర రావుగారు ప్రతిపాదించుటకు సమ్మతించిరి

"వీలయినంత త్వరలో ఆంధ్రరాష్ట్రమును ఏర్పాటు చేయుటకు తగుచర్య తీసుకొనవలెనని ఇండియాప్రభుత్వం వారిని కోరవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని అసెంబ్లీ కోరుచున్నది"

ఈతీర్మానం డిశంబరు సమావేశంలో చర్చకు రాగలదు

విశాలాంధ్ర సంకల్పదినం ఈనెల 26

కాళేశ్వరరావుగారి విజ్ఞాపన

మదరాసు, నవంబరు 21 విశాలాంధ్ర మహాసభ (విజయవాడ) అధ్యక్షులగు మాకాళేశ్వరరావుగారు ఆంధ్రదేశ ప్రజలకందరకు యీ క్రిందిరీతిగా విజ్ఞాపన చేయుచున్నారు

విశాలాంధ్ర మహాసభ మొదటి వార్షికోత్సవము నవంబరు 26 తేదీ అయియున్నది శిక్షకోట్ల ఆంధ్రులు ఏకఖండమైన భూభాగములో నివసించుచుండినప్పటికి అయిదు వివిధ రాష్ట్ర ప్రభుత్వముల క్రింద చీలిపోయి యున్నారు మద్రాసు హైదరాబాదు, ఒరిస్సా, మైసూరు మధ్యప్రదేశ్ అను అయిదు రాష్ట్రములలో చెదిరియున్నారు ఈ ఆంధ్ర ప్రాంతమంతయును ఒక్క రాష్ట్రముగా సంఘటీకరింపబడవలసి యున్నది ఇది ఆంధ్రుల అభీష్టము. వరంగల్లులో జరిగిన సమావేశము సైదాబాదు పంథాన కాంగ్రెసు మహాసభ, మద్రాసులో సమావేశమైన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటి యివన్నీ ఏకగ్రీవంగా హైదరాబాదు నికింద్రాబాదుల సంయుక్త నగరము నే రాజధానిగా కలిగిన ఆంధ్రరాష్ట్రముగా ఉండవలెనని తీర్మానించి ఉండెను మదరాసు రాష్ట్రములో చెరిన జిల్లాలు మాత్రమే ప్రస్తుత మొక ఆంధ్ర రాష్ట్రముగా ఏర్పాటు అయినప్పటికీ, విశాలాంధ్రరాష్ట్ర నిర్మాణము కిది ప్రథమ పోపానముగా మండలదు ఆంధ్రులందరును స్వభాష్యాలో వ్యవహరించునూ నిఖిలమైన ప్రజా ప్రభుత్వమును పాలించుట కనే సాధన భూతమగును

ఆంధ్రులిప్పుడు అశాంధ్రుల ఆధ్వర్యము క్రింద ఇతర రాష్ట్రములలో అణగి యుండుట వలన ఆంధ్రులజాతీయ వికాసము కుంటువాడి యున్నది కమ్యూనిస్టు ఉపద్రవమునుండి ఆంధ్రదేశమును రక్షించుటకును ఆంధ్ర విజ్ఞానమును, సంపదను పెంపొందించుటకు విశాలాంధ్ర రాష్ట్రము అత్యంతావశ్యకము

ఇటీవల సర్దార్ పటేల్ గారు ఒకసందర్భములో ఉపన్యసించుచు గుజరాతురాష్ట్రం సత్వరముగా ఏర్పడుటకు తాము కృషి చేసెదమని చెప్పిరి ఇది ఉత్సాహకరమైన శుభ సూచకంగా నున్నది ఆంధ్రులందరును విశాలాంధ్ర దినమును తగిన రీతిగా జరప వలెనియు ప్రజలకు ప్రభుత్వానికి కూడా యీ విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణావశ్యకతను ఎరుక పరచుటకై ఎభిలను జరిపి తీర్మానములు చేయవలెనని కోరుచున్నాను.

కాలక్షేపము

నరసింహ నీ నామ-స్మరణ తిప్పక గాని-
మరణకాలమునందు-మరచు నేమొ?" అని నరసింహ శతకంలో ఒక పద్యం హృద్యంగా ఉంది అంగులో ఉన్న విశేష మేమిటంటే భావం చాలా సహజంగా ఉంది నరసింహ శతకం వ్రాసిన సత్పురుషుడు మహాభక్తుడు కావచ్చు కాని ఆ భక్తునకే అనుమానం కలిగింది ఆర్యాసాంతం భవన్నామ స్మరణ చేయగల శక్తిగాని, దృఢదీక్ష గాని తనకు ఉన్నదా అనే విషయమును ఆయన స్వవిషయంలోనే సంశయించాడు నిజానికి బాగా ఆలోచిస్తే ఇహంవదలి, యీ దేహంవదలి, పరం చూచుకోవలసిన సమయం వచ్చినప్పుడే అయిహిక విషయాలు, దైహిక విషయాలు, లౌకిక విషయాలూ ఆలోచించడం విరమించి పారలౌకిక, పారమార్థిక విషయాలు ఆలోచించాలి ప్రాణావసాన సమయంలోనైనా ముఖ్యంగా పారమార్థిక చింతకలిగి ఉండాలి కాని, ఆ సమయంలోనే చాలామంది వీలు వాటాలు వ్రాయడంలో మిమ్మల్ని శాశ్వతవ స్వజనమును, ఆలు బిడ్డలను ఇతరులకు చేతులలో చేయి వేసి చేయి వేయించుకొని ఒప్పగింతలు చేస్తారు "బిడ్డను జాగ్రతగా చూడు నరసింహం!" అని ఏ మేనమామకో ఒప్పగింతలు చేస్తూ ఆ బిడ్డను, ఆ బిడ్డ మేనమామయైన నరసింహమునన్నూ స్మరిస్తారు గాని, "గుప్తసంహార నరసింహ మురితిమారా" అని స్మరణచేసికోరు

* * *

అది సహజమానవలక్షణం చిన్నపిల్లలు పరిపాటిగా ఒక ఆట ఆడుతూఉంటారు "నూకలిస్తే మేకలను కాస్తావా? పెద్దపులి వస్తే జడియకుండగలవా? ఏది ఇటు చూడు ఉఫ్" అని ఒక పిల్లవాడు ఇంకో పిల్లవాని కండ్లమీద "ఉఫ్"అని ఊదుతాడు వెంటనే ఆ రెండవ పుత్రవాడు తెరచియుంచిన తన కండ్లను విధిగా మూసుకుంటాడు. అప్పుడా మొదటి పిల్లవాడు హేళనచేస్తూ "ఇంతేనా నీ ధైర్యం? ఈమాత్రానికే భయపడి కళ్లు మూసుకొన్నావు?" అని ప్రశ్నిస్తాడు ఇందులో ఒక అంతరార్థం ఉంది. ఆత్మరక్షణార్థం మన శరీరంలోని ప్రతిభాగం ప్రతిక్షణం ప్రయత్నిస్తూ ఉంటుంది ఇది జీవరాసుల ఆత్మరక్షణ లక్షణం కంటికి ముప్పురాకుండా రెప్పలు మూసుకుంటాయి దేహానికి హానికలుగకుండాఉండే నిమిత్తం కయ్యానికివచ్చినవానితో చెయ్యికలుపుతాం దెబ్బకు కాలు మడుంటాం ఒళ్లు దాచుకుంటాం ఏ అంటే ఏ అంటాం పగవానిని బాధించి మొగతనం చూపిస్తాం మన శక్తి కొద్దీ శత్రువుతో పోరాడి అస్త్ర శస్త్ర ప్రయోగాలు చేసినతర్వాత, ఇక లాభం లేదురా అన్నప్పుడు, "లావొక్కింతయు లేదు- ధైర్యము విలోలంబయ్యెడిన్ రాజ! యీశ్వర! కావవే వరద! సంరక్షించు భద్రాత్మకా!" అంటాం మొదట్లో అహం చూపించినవాడు చివరకు "దాసోహం!" అని భగవంతునకు శరణాగతుడవుతాడు.

* * *

మొదట్లో అహం చూపించకుండా, పైకి కొంగ జపాలు చేస్తూ తులసిమాలలు తిప్పుతూ, "మీ దాసానుదాసుణ్ణి స్వామీ" అని ఆషాఢభూతివలె సంచరిస్తూ కాలక్షేపంచేసే పరమభాగవతోత్తములు చాలామంది నిజమైన పరిపక్వం పొందకుండా, దేహం విడిచే సమయములోనే దానిమీద మోహం, ధనంకోసం దాహం, ఇంకా వదలలేని ఆశాం అన్నీ ప్రదర్శిస్తారు మరణం అంటే భయపడి మరణిస్తారు అటువంటి ఆత్మకు శాంతిలేదని పెద్దలు నిర్వచించారు

* * *

శాంతిమూ లేక సౌఖ్యమూలేదు" అని టికే ఈ శాంతిసభలన్నీ కొంగజపాలు త్యాగబ్రహ్మంగారు కాళ్ళతిమైన పత్తిమొక్కలు నిర్వచించినట్లు అయినవి యీ శాంతి త్యాగధనులైన త్యాగరాజుగారి జీవితంవల్లనే త్యాగధనులైన త్యాగరాజుగారి జీవితంవల్లనే గ్రహించాలి ఎవడైనా నిన్ను కుడిచెంపమీద కొట్టినట్లయితే, అట్టివానివైపు నీ యెడమ చెంపను త్రిప్పుము" అని యేసుక్రీస్తు రెండవ వేలయేండ్ల క్రిందట బోధించెను "అపకారికి నుపకారము చేయమన్నక చేయువాడే నేర్పరి సుమతి" అని అంతకంటె మరొక మెట్టుఎక్కువగా బోధించాడు సుమతి శతకంలో శత్రువు కొట్టినదెబ్బలకు ఓర్చుకొనడమే కాకుండా శత్రువుకు ఉపకారంకూడా చేయవలె నన్నాడు ఇంతకూ పర్యవసానం ఏమిటంటే శత్రువును శత్రువుగా భావించకూడదనిన్నీ, శత్రువును మిత్రునిగా ప్రేమించవలెననిన్నీ, ఇదే అహింసా తత్త్వ పరమార్థమునిన్నీ గాంధీమహాత్ముడు బోధించాడు పాకిస్తానుకు వాగ్దానం చేసిన కోట్లకొలది ద్రవ్యం యివ్వాలన్నాడు హింగువును క్రూరంగా హింసించినప్పటికీ కించిత్తు ప్రతీకారం చేయకూడదన్నాడు

* * *

ఈధర్మరాజు శాంతివచనము విన్నకొద్దీ చెవులు పుటింపు గాజ్జెలంటివారికి గాంధీ శాంతి శాంతిః అన్న కొద్దీ గాజ్జెలకు వాంతి అయినట్లయింది కాని, నిజతత్వవిచారణ చేస్తే, గాజ్జెలో ఉన్న అహంమితిమీరి సంగున ఆశాంతి వదనాలవల్ల అతనిలో ఆశాంతి బయలుదేరింది

* * *

గాజ్జెకూడా జేళంకోసం ప్రాణానికి తెగించిన వ్యక్తినన్నాడు కాని, అహంత్యజించిన అనఘుడు కాగు ఆపనికి ఆత్మశాంతి లేక అహంకారంతో దహించుకొని పోతూ ఉంటే అటువంటి వాళ్లమూలంగా జగానికి శాంతి ఎట్లా లభిస్తుంది? యుద్ధాలు చాలించకపోతే, లోకానికి శాంతి లేదనినూట తెలియనివాళ్లు లేరు తనభవనం పల్లడింపబడానికి వాళ్ళలో శాంతి మహాసభ కమ్యూనిస్టునాయక ప్రముఖులు జరుపుతున్నారు 6 రోజులు సభజరిగింది అనేక జేళములనుండి 5 వేలమంది ప్రతినిధులు వచ్చారు అయా పెదరాజ్యాలు తివాతిమ ప్రస్తుతఆయుధబలాన్ని 1951-52 సం॥ములో సగానికి తగ్గించుకోవలెనని కోరుతూతీర్మానాలు చేశారు. ఈ సభలో సుప్రసిద్ధ రష్యన్ గ్రంథకర్తయైన అలెగ్జాండర్ ప్రదాయేవు గారు ఉపన్యసిస్తూ యిలాఅన్నారు పశ్చిమ రాజ్యాలతో సమాధానానికి వచ్చుటకు రష్యా సిద్ధంగా నేవుంది కాని మరొక ప్రపంచ యుద్ధం సిద్ధమవుతూ ంది"

* * *

యుద్ధంఅంటే భయపడేవాళ్ళకు శాంతి సమాధానపదతి అంటేభయంఉండదు కాని శాంతిసమాధాన పద్ధతులకు భయపడేవారు యుద్ధము నే ధ్యానిస్తూ స్మరిస్తూఉంటారు

ఈ రష్యనప్రముఖుడు శాంతిమహాసభకు వచ్చి "యుద్ధంవస్తుంది, యుద్ధంవస్తుంది" అని వాటించి సమరస్మరణచేశాడు.

* * *

కయ్యానికి కాలుదువ్వుతూ, కండబలం కోసం వారసింహలేవ్యాం తినేవాళ్ళు మరణకాలంలో గూడా వారసింహమువలె పరాక్రమం చూపించవలెనంటారు గాని, "లక్ష్మీ నృసింహ మమదేహి కరాతలంబం" అనరు "వారి" అంటే ఇంగ్లీషులో యుద్ధం అని అర్థం

* * *

"వాళ్ళా" నగరంలో శాంతిసభయేమిటి? కమ్యూనిస్టులకు అస్త్రసన్యాస మేమిటి? కమ్యూనిస్టులకు అస్త్రసన్యాస మేమిటి? శాంతిసభలన్నీ కొంగజపాలు

దక్షిణాఫ్రికానుండి భారతీయులను స్వదేశానికిపంపించివేయవలెనట

యునైటెడ్ పార్టీ లక్ష్యం: నాయకుని ప్రకటన

బాక్‌ఫాంటన్ నవంబరు 21 తగిన సత్పరిహారమిచ్చి, భారతీయు లందరినీ దక్షిణాఫ్రికానుండి పంపించే విధానాన్ని అమలుపరచే విషయంలో ఇతర రాజకీయపక్షాల సహకారం సంపాదించడానికి యునైటెడ్ పార్టీ కృషిచేస్తుందని పార్లమెంటరీ పార్టీ నాయకుడు జాన్‌స్ట్రాస్ యునైటెడ్ పార్టీ వార్షిక సమావేశంలో ప్రకటించాడు.

ఆయన ఇంకా ఇలా చెప్పాడు "దక్షిణాఫ్రికాలోని ఇతర ప్రాంతాల సహకారంతో జాతీయవాసుల విషయంలో అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయించడానికి, దక్షిణాఫ్రికాలో అంతటా యూరపియన్ల నాయకత్వాన్ని సుస్థిరంచేయడానికి యునైటెడ్ పార్టీ కృషిచేస్తుంది రాజకీయంగాన, ఆర్థికంగాను ఒంటరితనానికి దారితీసే విధానాన్ని దక్షిణాఫ్రికా అనుసరించకుండా నిరోధిస్తుంది

యూరపియ నేతగుల విశ్వాసాన్ని తిరిగి సంపాదించడానికి కూడా యునైటెడ్ పార్టీ ప్రయత్నం చేస్తుంది

"దక్షిణాఫ్రికా కామన్వెల్తులో ఉన్నంతకాలం ఇండియాతో విదానాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి అవకాశాలు ఎక్కువ"

యునైటెడ్ పార్టీ దక్షిణాఫ్రికాలో ప్రభుత్వం నడిపిస్తున్న జాతీయవాద పక్షానికి పార్లమెంటులో వ్యతిరేకపక్షంగా ఉన్నది

రంగజాతుల ఓటర్లను ప్రత్యేక పట్టికలో చేర్చడానికి ప్రధాని మలాన్, ఆఫ్రికానర్ పక్షనాయకుడు డా॥ మాలంగాలకు జరిగిన ఒడంబడికను జాన్‌స్ట్రాస్ ఖండించాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి "స్టార్" ప్రతికసూచన

జోహానెస్‌బర్గ్, నవంబరు 21 ఇండియా పాకిస్తాన్‌లతో దక్షిణాఫ్రికాసంబంధాలు జరపాలని ఐక్యరాజ్య సమితి రాజకీయ సంఘం చేసిన సూచనలను యూనియన్ ప్రభుత్వం అంగీకరించ కూడదని దక్షిణాఫ్రికాలోని ప్రముఖదినపత్రిక "స్టార్" వ్రాసింది మలాన్ జాతీయవాద ప్రభుత్వానికి విరుద్ధంగాఉన్న ఇంగ్లీషు పత్రికలలో "స్టార్" ప్రధానమైనది.

రాజకీయ సంఘంతో సూచనలతో విధించిన షరతులను సమితిసభ్య దేశాలలో ఏదీ అంగీకరించ లేదనికూడా ఈపత్రిక వ్రాసింది జాతిపాంతాల చట్టం అమలు పరచకూడదని రాజకీయసంఘం సూచించింది.

మతాదాయాల బిల్లుపై మద్రాసు అసెంబ్లీ చర్చ

మరికొన్ని క్లాజులకు సభ్యుల అమోదం

శెట్టినేటి విశ్వనాథంగారు అధికారులు మాటిమాటికి ట్రస్టీలకు ఉత్తర్వులు ఇచ్చుచూ కోర్కెను చేసుకొనరాదనియు, 26 వ సెక్షనులోని "అసంబద్ధమైన సూచనలు" అనే పదము భారత రాజ్యాంగము 26 వ నిబంధనకు వ్యతిరేకమనిరి సభలో శాంతి కలకలము బయలుదేరగా 'సర్దు-సర్దు' అని స్పీకరు శేషణ్ముగం పిళ్లగారు చెప్పిరి విశ్వనాథం గారు మాటాడుచూ ఆర్ వి స్వామినాథన్ గారు 18 రోజులు కామన్సుసభ చర్చలను చూచి వచ్చినారనీ, అక్కడ 'అర్డరు- అర్డరు' అని స్పీకరు అరచుటంతగనే, చూపుమాత్రముననే సభ్యులు కిమన్నాస్తిగా ఉంటారని వారు అంటున్నారనియూ సభ్యులు నవ్వుచుండగా చెప్పిరి

శ్రీ భాష్యంగారు విశ్వనాథంగారి సవరణను బలపరచుచూ స్థానిక అభివృద్ధిమునకు చందా వేయరాదనిరి తేము రాజ్యాంగము శాసనమునకు సంబంధించి ఏమిచెప్పినా ఇక లాభంలేదని అనుకొనుచున్నామనిరి

లాలాభాయిత్రి మాధవమీనన్ గారు తమ నిత్యనకు ఏమీ సవరణలేదనియు, రాజ్యాంగము, శాసనమునగూర్చి మాట్లాడి ఈ సభలో లాభంలేదని వారనుట తమకు గాక స్పీకరుకే కామన్ గా అనిరి వారు తమను, ఎదిన గూర్చి చెప్పలేదని స్పీకరు తెలిపిరి సెక్షనులో తీసివేయులసిన దేమీ లేదని మంత్రిగారు చెప్పిరి 26 వ సెక్షనకు సవరణ రామాదించిరి

విగ్రహాల తర్వాత ఆలంకారములను గూడా జాబితా వ్రాయవలెనని విశ్వనాథంగారు సవరణనుసూచించి చేసిరి అనిబంధన 'ఇ'లో అని ఉన్నదనియు సవరణను అంగీకరింపలేమనియు మంత్రిగారు చెప్పిరి

కమిషనరు కోరక ఇతర వివరాల జాబితాలకే 'ఇ'ని రద్దుచేయవలెనని భాష్యంగారు కోరగా విశ్వనాథంగారు బలపరచిరి రాఘవయ్యగారు ఎదిర్చిరి మంత్రిగారు అంగీకరించలేదు సవరణ వీగిపోయెను

27 (2) క్లాజులో జాబితా తయారు "మూడు నెలలు మించకుండా" అనే పదమును సవరణను రద్దుచేయవలెనని మాధవమీనన్ గారు ప్రతిపాదించిరి సభవారు ఆమోదించిరి

రిజిస్టరులో చేర్చిన యంశముల గూర్చి పేచీ వచ్చినప్పుడు కోరుకు చెల్లుటకు అధికారం ఉండవలెనని భాష్యంగారు సవరణను ప్రతిపాదించిరి విశ్వనాథంగారు బలపరచిరి

భాష్యంగారి సవరణపై కొంత చర్చ జరిగినతర్వాత కమిషనరు ఉత్తర్వు ఆఖరిది అని ఎన్నటికీ అనలేనని, పిటా మారుతూ ఉంటుందని మంత్రిగారు చెప్పిరి భాష్యంగారి సవరణ వీగిపోయెను

క్లాజు 27 సవరింపబడవలసిన ఆమోదింపబడిన 28, 29 క్లాజులను చర్చ లేకుండా సభవారు ఆమోదించిరి

ధర్మసంస్థల ఆస్తిపత్రాలను తనిఖీచేయుటకు తన తిరుపున యితరులను నియమించుటకు కమిషనరుకు అధికారముండరాదని శ్రీ విశ్వనాథంగారు క్లాజు 30 కి సవరణ ప్రతిపాదించిరి

కొన్ని పేద దేవాలయాలు ధర్మసంస్థలు కయ్యాకుమారినుండి విశాఖపటానికి యుంటున్నవనియు, అట్టివాటి డాక్యుమెంట్లను కమిషనరు స్వయంగావెళ్లి తనిఖీ చేయుట అసాధ్యమైనపని అందువల్ల ఆ అధికారమును యితరులకు అతడు తిప్పక నివ్వవలసియుండునని మంత్రిగారు చెప్పిరి

ఆపైని శ్రీ విశ్వనాథంగారి సవరణను సభవారు నిరాకరించిరి 31 వ క్లాజు అనంతరం ఆమోదింపబడెను

అంతటితో సభ వారు ఫలహారమునకు లేచిరి

ఫలహారానంతరం అసెంబ్లీ సమావేశమైనప్పుడు శ్రీ గోపాలస్వామి స్థిరాస్తిమార్పులను గురించి వివరిగా ప్రచారము చేయవలెనని సవరణ ప్రతిపాదించిరి

శ్రీ భాష్యం, కాళేశ్వరరావుగార్లు సవరణను బలపరచిరి

శ్రీ వరదాచారిగారు నిర్ణయించిన రీతిని ప్రచురణ చేయవలెను అని చెప్పవలసినవిరి వ్యాయమంత్రి ఈ మాటలు క్లాజు 31 ఎ క్లాజు (3) కి చెప్పుటకు అంగీకరించిరి

శ్రీ భాష్యం, కళ్ళు 32 వ యథాతథంగా వుంచవలెనంటూ యీ క్లాజుకు ప్రభుత్వమువారిచ్చిన సవరణకు సవరణ ప్రతిపాదించిరి పబ్ క్లాజు (2) ద్వారా ప్రభుత్వము ట్రస్టీల అధికారము తీసివేయుచున్నారు గావ పబ్ క్లాజు (2) ను తీసివేయవలెనిరి ఈ క్లాజు చాల తుంటరిక్లాజు అని శ్రీ కరంచంద్ అనిరి

1945 లో ఒక మతాధిపతి జపమాల బహూకరించితే అనుమతిపొంది చేసినాడాయని బోర్డు దాఖలు పంపినదనిరి కనక లెఖలు తనిఖీచేయుటకు అధ్యంతరము లేదు కాని ప్రతి చిన్న విషయములో జోక్యము తీసుకొనుట తగదనిరి శ్రీ వరదాచారి ఎ క్లాజు (1) టిలో ఇచ్చిన అధికారమును కాజు (2) ద్వారా తీసివేయుచున్నారనియు కాజు (2)ను తీసివేసిన ప్రమాదము ఏమీలేదనిరి శ్రీ యస్ యస్ వరదాచారి విశ్వనాథంగారి సవరణను బలపరచుచు ధర్మకర్తల విశ్వసించవలెనని రి

శ్రీ కాళేశ్వరరావుగారు విశ్వనాథముగారి సవరణను వ్యతిరేకించుచూ ట్రస్టీలు పూర్ణపురుషులుగా ఉంటే అవకాశము లేదు గనుక ప్రభుత్వ ప్రతినిధినను అంగీకరించవలెనిరి

ఖర్చులను అదుపులో వుంచుట అవసరమని వ్యాయమంత్రి చెప్పిరి

శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుచు బోర్డువారు జపమాల వావనుగురించి ఇచ్చిన వుత్తరువు అసందర్భముగా వున్నదని మంత్రిగారు అన్నారు కమిషనరుకు విపరీతాధికారములు ఇచ్చుట అసందర్భముగా లేదా యనిరి కమిషనర్లకు అర్డరుజారీచేయు అధికారము ఇవ్వకూడదని, ట్రస్టీల ఉపయోగమునకు రూల్సు చేయవచ్చునని ఆఅధికారము కళుస్ 100 లో ప్రభుత్వమునకు వున్నదనిరి ఈ చట్టములవల ఆత్మగౌరవముగలవారెవరు ట్రస్టీగవుండి అంగీకరించరనిరి

తిరువాత వ్యాయమంత్రి 32 క్లాజు తరువాతి మిగులనిధుల వినియోగమునకు చెందిన 32 (ఎ) కొత్తక్లాజును చేర్చవలెనని ప్రతిపాదించిరి ఈ క్లాజుద్వారా డిప్యూటి కమిషనర్ అనుమతితో ట్రస్టీ మిగులు ధనము కళుస్ 64 ఎబ్ కళుస్ లో ఉదహరించిన కార్యములకు వినియోగించే అధికారము ఇవ్వబడెను

శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుచు మంత్రిగారు రాజ్యాంగ నిర్బంధనమునుండి తప్పించుకొనుటకు ఏదో ఎత్తు వేసినారుగాని ఆ ఎత్తు జాబోటి, సామాన్యునికికూడ తెలిసిపోయేటట్లుగ వున్నదనిరి ఇక్కడ ఒకగడ్డ జ్ఞాపకము వస్తున్నది ఒకడు తాచేలును చంపుట చేతగాక తంటాలుపడుతుంటే ఒక సన్యాసి స్వయముగ చంపుట ఇష్టములేక తాచేలు చచ్చిపోవుటకు ఇష్టములవాడై ప్రక్కగ వల్లె "తిరగేసి పొడవరా" అన్నాడట మంత్రిగారి స్థితి ఆ సన్యాసి అవస్థవలె వున్నదనిరి కమిషనర్ చేతిలో కీలుబొమ్మ చేయబడిన ట్రస్టీని రాజ్యాంగ నిర్బంధమునుండి తప్పించుకొనుటకు వాడుకొనుచున్నారనిరి

శ్రీ భాష్యం ప్రభుత్వము అసలు ఉద్దేశ్యమును మరుగుపరచుచుట మంచిదిగాదని విశ్వనాథంగారి సవరణను అంగీకరించవలెనిరి

శ్రీ మాధవమీనన్ జవాబు ఇచ్చుచూ విశ్వనాథంగారు చెప్పిన కథలో సన్యాసి ఇచ్చిన సలహా సకాలము, సరియైనది అయితే ప్రభుత్వము చేయుచున్న పనికూడ సరియైనది అవుతుందనిరి సవరణను అంగీకరించజాలనిరి

కోర్టులకు ఈ విషయము తీసుకొనివెళ్ళితే ఖర్చు అవుతుందనే వాదన సరికాదని శ్రీ విశ్వనాథం అనిరి ఈ బిల్లులో సూచించిన రీతిని మిగులు నిధులను ఇష్టమువచ్చినట్లు వినియోగించుటకు వీలులేదు కోర్టులకు వెళుట రాజ్యాంగమునకు విరుద్ధముకాదాయని వ్యాయమంత్రి నోటినుండి రావటము ఆశ్చర్యముగ నున్నదనిరి

ఈ క్లాజు అశాస్త్రీయమైతే విశ్వనాథము గారి సవరణకూడ అశాస్త్రీయ మేనని చెప్పాను కోర్టులకు వెళ్లుట అశాస్త్రీయమని చెప్పలేదని వ్యాయమంత్రి చెప్పిరి సవరణ ఓటుకు పెట్టగ వీగిపోయెను, 32 (ఎ) నూతనక్లాజు అంగీకరించ బడెను

కొద్ది విరామము అనంతరం అసెంబ్లీ సమావేశమైనప్పుడు దానములు, పర్వీసుకు సంబంధించిన క్లాజు 33 వ ప్రతిపాదించగ శ్రీ భాష్యం క్లాజునుండి మతములను మినహాయించవలెనని సవరణ ప్రతిపాదించిరి సవరణను అంగీకరించిన మతములకు చెందిన దానధర్మములు మినహాయించినట్లు అవుతుందని మంత్రిగారనిరి సవరణవీగిపోయెను

ఈ శేషుణ్ణికింద వుత్తర్వులవల్ల నష్టపడేవారు కోర్టుకువెళ్ళి పాట్కులు స్థిరపరచుకోవచ్చును అని చేర్చవలెనని శ్రీ భాష్యంగారు ప్రతిపాదించిన మరొక సవరణ చర్చజరిగిన తర్వాత ఉపసంహరించుకోబడెను క్లాజు 33 అంగీకరించబడింది

ప్రత్యేక దానములపై ట్రస్టీల అధికారమునకు సంబంధించిన క్లాజు 34, శ్రీ విశ్వనాథముగారి సవరణను ఓడించిన తిర్వాత అంగీకరించిరి

క్లాజు 35 చర్చలేకుండా అంగీకరించబడింది

క్లాజు 36 నుండి కోర్టు విక్రయములను మినహాయించవలెనని శ్రీ గోపాల స్వామి ఒక సవరణ ప్రతిపాదించిరి ఈ సవరణను అంగీకరించిన మోసము ఎక్కువ అవుతుందని మంత్రిగారనిరి సవరణవీగిపోయెను

ఈచట్టము అమలులోనికి రాక పూర్వము జరిగిన మార్పు, దానము, విక్రయము, కలులు రద్దుకాకూడదు అని శ్రీ భాష్యం ప్రతిపాదించిన సవరణకూడ వీగిపోయింది

ఈక్లాజునుండి "ఈ జాం, మతసంస్థ, ట్రస్టీలకు చెందినప్పుడు" అనే మాటలను తీసివేయవలెనని శ్రీ మాధవమీనన్ ప్రతిపాదించిన సవరణను అంగీకరించిరి ఇందుకు శ్రీభాష్యం ప్రతిపాదించిన సవరణవీగి పోయెను క్లాజు 36 అంగీకరించబడింది

నగలపై అధికారం

ధర్మసంస్థల ఉద్యోగులు నాఖగులు సంస్థల యొక్క ఆభరణాలు విలువగల వస్తువులు కొన్ని మరతులపై తిప్ప తిమద్ద మంచుకొనరాదన్న 37 వ క్లాజు మినహాయించాలని శ్రీ విశ్వనాథంగారు సవరణ ప్రతిపాదించిరి భాష్యంగారు బలపరచుచు, ప్రభుత్వంవారు తమ నాఖగులే ధర్మబుద్ధిగలవారు మతాధిపతులు తిరిగిర దేవస్థానం నిబ్బంది అంతా గుర్తాగ్రగులనే భావంతో యీ నియమాలు విధించుచున్నారు, అట్టిభావంతగదు మతాధిపతులకు అనేకమంది అనేక వస్తువులు కానుకలు యిత్తురు, అని వాడుకొనే అధికారం కూడా వారికి తీసివేయుటన్యాయంకాదనిరి స్వామినాథన్ గారు, మతాధిపతులు సన్యాసులుగా నుండాలి వారికి సగలు విలువగలవస్తువులుండరాదనిరి కందస్వామిగారు, మతాధిపతులకు అస్తుల బాధరబందీలేకుండాఎక్కువ ఆధ్యాత్మికచింత గల్గియుండుటకే యీ నియమం తోడ్ప

గత మూడు నెలల్లో భారత ప్రభుత్వ ధాన్యం దిగుమతులు

పార్లమెంటులో మున్షీ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 21: దేశంలో ఏ రాష్ట్రంలోగాని ఆకలివల్ల ప్రజలు మరణిస్తున్నట్లు ఆ రాష్ట్రప్రభుత్వాలు రిపోర్టు పంపలేదని, అట్లా ఆకలిచావులు సంభవించినట్లు పత్రికలలోపడిన వార్తలు విచారణమీద అబద్ధాలని తేలినవని శ్రీకె ఎం మున్షీ గారు నేడుపార్లమెంటులో ప్రకటించారు. ఒక్క బీహారులో మాత్రం ఒక వికృతగాడు ఆకలివల్ల మరణించినట్లు ఆయన అంగీకరించారు

శ్రీ హెచ్ వి. కామత్ చేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, శ్రీ మున్షీ ఇంకా ఈ విధంగా చెప్పారు:—

ప్రస్తుతం దేశంలో బీహారు, మద్రాసు, ఉత్తరప్రదేశ్ తూర్పుప్రాంతాలు పశ్చిమ బెంగాలులో కొన్ని ప్రాంతాలు అస్సాంలో కొన్ని ప్రాంతాలలోను ఆహారధాన్యాల కొరత కన్పిస్తున్నది. ఈ ప్రాంతాలకు ఆహారధాన్యాలు సుష్టుగానే టాయింపబడుతాయి.

జరిగిన మూడు నెలలలోను ఇండియా, 71 50 టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకొన్నది, ఇంగుకుగాను 18 కోట్ల 59 లక్షల 60 వేల రూపాయల ఖర్చు అయినాయి.

ఈ మొత్తం దిగుమతులలో బియ్యం 132 వేలటన్నులు, ఇందులో 55 వేల టన్నులు తాయ్‌లాండ్ బియ్యం 36 వేల టన్నులు బర్మానుంచి వచ్చాయి, 10 వేల టన్నులు సీలోనునుంచి దిగుమతి అయాయి. మిగతా 30 వేల టన్నులు తూర్పు ఈజిప్టుబియ్యం

ఈ మూడునెలలలోను ఆస్ట్రేలియా 18 లక్షల 96 వేల టన్నుల గోధుమలను సరఫరా చేసింది. అర్జెంటీనానుంచి ఒకలక్ష 47 వేల టన్నుల గోధుమలు వచ్చాయి అమెరికానుంచి వచ్చిన గోధుమలు 2 లక్షల 14 వేల 1 వంద టన్నులు

నవంబరు డిశంబరలో ప్రభుత్వం మొత్తం 18 400 టన్నుల ఆహారధాన్యాలు దిగుమతి చేసుకొంటున్నది. ఇందులో ఆస్ట్రేలియా నుంచి 144 వేల టన్నులు, అమెరికానుంచి 47 వేల టన్నులు, కెనడానుంచి 19 వేల టన్నులు, అర్జెంటీనానుంచి 45,000 టన్నుల గోధుమలు వస్తున్నాయి. థాయ్‌లాండ్ 48 వేల టన్నులు, బర్మా 61 వేల 9 వందల టన్నులు, ఈజిప్టు 28 వేల 7 వందల టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నాయి. అంటే నవంబరు డిశంబర్లలో ఒక 38 వేల 6 వందల టన్నుల బియ్యం తక్కిన దేశాలనుంచి వస్తాయి

శేషాచలం: ప్రధాని అమెరికాలో వుండ బట్టి మనకు మాట గమినుఇస్తే, వారు గోధుమ ఇవ్వగల మన్నట్లు పుకార్లు పుట్టాయి. టి ఎంతవరకు నిజం?

శ్రీ మున్షీ: అట్టిమాట ఏనో వినిపించిన మాట నిజమే. ఆ సంభాషణలు జరిపాం అమెరికా గోధుమలు సరఫరాచేస్తామని లేదని తేలింది కామత్: అమెరికాలో గోధుమలను కొనడానికి ప్రభుత్వం ఈ రోజు ఎవరిని ఉద్యోగిని పంపించిందా?

శ్రీ మున్షీ: ఒక ఉద్యోగిని అమెరికా కెనడాలకు ప్రభుత్వం పంపినమాట నిజమే

కారణం: ఆస్ట్రేలియాతో మనం చేసుకున్న ఒప్పందం ప్రకారం పంపవలసినవున్న గోధుమలు పూర్తిగా పంపలేనన్నది. అందుచేత, ఈ గోధుమల విషయంలో వేరే మార్గాలు తెలిసిన ఒక ఉద్యోగిని అమెరికాకు పంపాం. ఆయన అమెరికాలోను కెనడాలోనూ గోధుమలు కొన్నాడు. ముఖ్యముగా కెనడాలో జరిగిన వేరాల్లో మనకు మంచి ముదరాలూడా లభించింది

ఈ విషయంమీద వచ్చిన పలు పార్లమెంటరీ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఇతర దేశాలలో వేరపారాలు సాగించడానికి వర్తక ప్రతినిధిబృందాలు పూనుకున్నా, ఈ విషయంలో మాత్రం పొసంగా నడవక తప్పిందికాదని శ్రీ మున్షీ గారన్నారు

సెప్టెంబరువరకు తెప్పించిన ఆహారధాన్యాలకు అయిన ఖర్చు 5389 లక్షల రూపాయలు ఇందులో డాలర్ ప్రాంతాలకు చెల్లించింది 2151 లక్షల రూపాయలు స్టెర్లింగు, ఇతర కరెన్సీ ప్రాంతాలకు 3238 లక్షలు

కేంద్రంవల్ల ఆహారధాన్యాల సహాయాన్ని ఎక్కువగా పొందినది మద్రాసురాష్ట్రం జరిగిన జాలుగు నెలలుగా ఈ సహాయం బాగా జరుగుతున్నది ఈ జాలుగు నెలలలోను కేంద్రము మద్రాసుకు 8 లక్షల 52 వేల 9 వందల టన్నుల ఆహారధాన్యాలను పంపింది బొంబాయికి 294485 టన్నుల ఆహారధాన్యాలను పంపింది. బీహారుకు కేటాయించినధాన్యం 65432 టన్నులు పశ్చిమ బెంగాలుకు 132014 టన్నుల ఆహారధాన్యాలు సరఫరా అయినాయి. కొచ్చిన్ - తిరువాన్కూర్లకు 116624 టన్నులు అందాయి.

గోధుమల బదులు మైదా

మదరాసు, నవంబరు 20: గోధుమలు కొన్నవి జిల్లాలందు చాల తక్కువగా వున్నవి కనుక రేషను కార్డులు గల వారికి బియ్యం కాక అదనంగా యితర రేషను సరకు ఏదీ లభించక పోవచ్చును కనుక, 2 వారాల వరకు తాత్కాలికంగా మనిషికి 2 పౌన్సుల చొప్పున మైదా పంపిణీ చేయవలసి వస్తుంది. ఆ విధంగా ఈ సరఫరా ఇవ్వబడుతుంది. ఇప్పటికి ఇచ్చిన ఆర్డరు ప్రకారం 19 వేల టన్నుల మైదా మద్రాసు రేషనింగు ప్రాంతాలకు సరఫరా అవుతుందని రేషనింగు కమిషనరు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం గారు తెలిపారు.

హస్తినాపుర ప్రాంత భూగర్భ పరిశోధన

4 వేల ఏళ్లనాటి చరిత్ర ఆధారాలకు అన్వేషణ

న్యూఢిల్లీ, నవంబరు 21 భారతదేశ చరిత్రకారులు, క్రీ పూర్వం 2000 సంవత్సరం నుంచి క్రీ పూ 800 వ సంవత్సరం వరకు గడిచిన అధ్యాయం యావత్తూ ఇంతవరకు అజ్ఞాతంగానే ఉండిపోయింది ఈ పూర్వకాలంలో జరిగిన సంఘటనలను ఊహించుకోడానికి చారిత్రకాధారాలు ఏమైనా దొరుకుతాయేమో అనే ఆశతో భారత ప్రభుత్వ పురాతత్త్వ పరిశోధకులు చరిత్ర ప్రసిద్ధమైన హస్తినాపుర ప్రాంతం అంతా పలుచోటలతో సుపారలతోను ఇప్పుడు తవ్వివేస్తున్నారు.

న్యూఢిల్లీకి 64 మైళ్ల దూరంలో వున్న 58 వేల బదరపు గజాల ప్రదేశంలో యీ తవ్వకం జరుగుతోంది; ఈ ప్రదేశంలోనే 50 అడుగుల యెత్తు గుట్టకూడా ఒకటి వుంది పాండవుల రాజధాని అయిన హస్తినాపురం ఈ ప్రాంతంలోనే ఉండేదని జనశ్రుతి ఢిల్లీ పరిసర ప్రాంతంలో పురాణయుగంనాటి పనితనంగల మృణ్మయ పాత్రలు కొన్ని తొమ్మిదో దొరికాయి. హస్తినాపురం ఇక్కడే ఉండి ఉండాలని వాటినిబట్టి ఊహించటం అవుతున్నది.

తెనాలి కళాశాలకు 3 లక్షల వసూలు

తెనాలి, నవంబరు 21 ఈ పట్టణంలో కళాశాల స్థాపించుటకుగాను యిప్పటివరకు దాదాపు 3 లక్షల రూపాయలు వసూలు చేయబడింది కార్యవర్గంవారు చురుకుగాపనిచేస్తున్నారు (స్వ వి)

కాలిఫోర్నియా: నివేడా పట్టణాలకు వరద దెబ్బ

వేలాది ప్రజల నిరాశ్రయం: లక్షలాది డాలర్ల నష్టం

శాక్రమెంటో, నవంబరు 21 ట్రక్కీ నదికి వరదలు మూలంగా కాలిఫోర్నియా నివేడా పట్టణాలకు విపరీత నష్టం వాటిల్లినట్లు తెలియవచ్చింది. వేలాది ప్రజలు నిరాశ్రయులైనారు. అనేక లక్షల డాలర్ల విలువగల ఆస్తి నష్టమైంది. ఇప్పటికి కనీసం తొమ్మిది మంది అయినా వరదలలో మరణించి ఉంటారని తెలుస్తున్నది.

కొండమీద విపరీతంగా వర్షాలు కురియడం చేతనూ, దానికి తోడు వేడి కొని ఉన్న మంచుకరగడం చేతనూ యీ వరద సంభవించినదట నివేడా పట్టణంలో ప్రధాన ప్రాంతం అరడుగు లోతు నీళ్ళలో మునిగి ఉన్నది. దోపిడీలు అవీజరగకుండా నివాస ప్రాంతాలకు నష్టం కలగకుండా చూచేందుకు, నెవాడా ప్రాంతీయ రక్షకదళం నియోగింపబడింది.

కాలిఫోర్నియా నివేడాలలో అవాంతర పరిస్థితి యేర్పడినట్లు గవర్నర్ ప్రకటించాడు.

గ్రామప్రాంతాలకు బ్యాంకింగ్ సౌకర్యాల అవశ్యకత

రిజర్వుబ్యాంకు చట్టసవరణ బిల్లుపై చర్చ

పార్లమెంటు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 21 కాంట్రాక్టుల అప్పు నిర్వహణ చట్టానికి భారత ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ బిల్లును పార్లమెంటు ఈ వేళ కొన్ని స్వల్పమైన మార్పులతో ఆమోదించింది. ఈమార్పులన్నీ కూడా పురపరుధరణ శాఖామంత్రి ప్రతిపాదించినవే. నిన్న టిసమావేశంలో ఈబిల్లుమీద సభ్యులు వేసిన కొన్ని రాజ్యాంగ సంబంధమైన ప్రశ్నలకు న్యాయశాఖా మంత్రి డా॥ బి ఆర్ అంబేద్కర్ గారు నేడీ విధంగా సమాధానం ఇచ్చారు సమిష్టి అధికారాల జాబితాలోని అంశాలకు సంబంధించి ఒక రాష్ట్రం చేసిన శాసనాలను రద్దుచేసే అధికారం కేంద్ర శాసనసభకు ఉంది. కేంద్ర శాసనసభ ఈవిధంగా ఇదివరకే అనేక పర్యాయాలు తన అధికారాన్ని వినియోగించుకుంటూ ఉంది కాబట్టి ఈబిల్లులో కొత్తగా తేల్చవలసిన రాజ్యాంగ సమస్య ఏమీలేదు 254 వ సూత్రం లోని ఒకటవ క్లాజులో సమిష్టి అధికారాల జాబితాలో ఏ అంశం మీద పైన కేంద్ర శాసనసభకూ శాసనాలు చేసే అధికారం ఉందని నిర్వచించబడి ఉన్నది. చేసిన శాసనాన్ని రద్దుచేయ్యడం కూడా "శాసనం చెయ్యటంకిందికే వస్తుంది."

ఈ బిల్లు ఆమోదించబడిన తర్వాత ఆర్థిక శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి గారు రిజర్వుబాంకు చట్ట సవరణ బిల్లు, సెలెక్టు కమిటీకి నివేదించవలసిందిగ ప్రతిపాదించారు వి తిరగతి రాష్ట్రాలు (సంస్థానాలు) కూడా కేంద్ర ప్రభుత్వంతో ఆలోచించి సంఘటితపరచబడ్డాయి కాబట్టి, రిజర్వుబాంకు చట్టాన్ని రాష్ట్రాలతో పాటు సంస్థానాలకుకూడా వర్తింపజేయవలసిన అవసరం యేర్పడుతుందని, రిజర్వుబాంకు చట్టాన్ని సంస్థానాలకు కూడా అన్వయింపజేయటమే ఈబిల్లు ఉద్దేశ్యంఅని జేన్ ముఖర్జీ గారు చెప్పారు

రిజర్వుబాంకు చట్టంలోని క్లాజులన్నీ అనుమతితో ఒకేసారిగా గాక, వీలు మరియు క్రమంగా కొన్ని అంచెలమీద సంస్థానాలకు వాటిని వర్తింపజేయడం అవుతుందనీ ఇందుకు వీలుగా సెలెక్టు కమిటీలు బిల్లుకు ఒక సవరణ ప్రతిపాదించబడుతుందనీ కూడా ఆయన వెల్లడించారు చిరకాలానుభవంవల్ల రిజర్వుబాంకు చట్టానికి మరికొన్ని సవరణలు చేర్చటం అవసరంఅని తోచిందనీ, ఆ విషయం కూడా ఈ సవరణ బిల్లులో పొందుపరచబడ్డాయనీ జేన్ ముఖర్జీ గారు చెప్పారు

ఆ సవరణలలో ఒకటి బ్యాంకు తీర్మానాలకు మనపటికన్న ఎక్కువ గడువిచ్చే అవకాశం కల్పిస్తున్నది బాంకులో ప్రభుత్వి బ్యాంకు పత్రాలు ఆయా తిరగతులకు చెందినవి ఫలానా ఫలానా మొత్తాలకన్నా ఉండడానికి వీలులేదని నిర్దేశిస్తూ రిజర్వుబాంకు చట్టంలో కొన్ని నిబంధనలు ఉన్నాయి ఈ నిబంధనలవల్ల వ్యాపారం పరిమితం అవుతున్నదనీ, రిజర్వుబాంకు జాతీయం చేయబడిన తర్వాత ఈ నిబంధనలను ఇంకా తొలగించకుండా ఉండటంలో అర్థంకూడా లేదనీ, అందుచేత వీటిని రద్దుచేయడానికి ఈ బిల్లులో మరో సవరణ చేర్చబడిందనీ, జేన్ ముఖర్జీ గారు వివరించారు.

రిజర్వుబాంకు చట్టసవరణ బిల్లు సెలెక్టుకమిటీకి నివేదించాలని ఆర్థికశాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ గారు చేసిన ప్రతిపాదనపై పార్లమెంటులో ఈ వేళ చర్చ సమాప్తం కాకుండానే సమావేశం వాయిదా పడింది, పార్లమెంటు రేపు మళ్ళీ సమావేశమై నప్పుడు ఆర్థికశాఖామంత్రిగారు చర్చకు సమాధానమిస్తారు.

పార్లమెంటరీ వ్యవహారాల స్టేట్ మంత్రి కోరికపై సెలెక్టు కమిటీ సభ్యుల్నికూడా ప్రస్తుత దశలోనే చర్చలో పాల్గొనవిన్నవించడానికి స్పీకర్ జి వి మావ్‌లంకర్ గారు యీ వేళ ప్రత్యేకంగా అనుమతి ఇచ్చారు

వ్యవసాయ ప్రయోజనాలకున్నూ సహకార పరపతిసంఘాలకున్నూ ఇచ్చే ఋణాల తీర్మానానికి ఇదివరకు 9 నెలలు మాత్రమే గడువు ఇవ్వబడుతూ ఉండేది ఇప్పుడా గడువును పంచవర్షాలకానికి పెంచడానికి యీ బిల్లు సౌకర్యం కల్పిస్తున్నది. రిజర్వుబాంకు చట్టాన్ని రాష్ట్రాలతోపాటు సంస్థానాలకు కూడా వర్తింపజేయటమే ఈ సవరణ బిల్లు ముఖ్యోద్దేశం

జేన్ ముఖర్జీ గారు బిల్లులోని ఆయా అంశాలను వివరించడానికి మించి ప్రత్యేకంగా వ్యాఖ్యానాలు ఏమీ చెయ్యలేదు

బి దాస్ గారున్నూ రంగాగారున్నూ ఇంపీరియల్ బాంకును జాతీయం చెయ్యాలని కోరారు

రంగాగారు తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు:—"దేశంలోని బాంకింగు సంస్థలకు రిజర్వుబాంకు చేస్తున్న ఋణ సదుపాయం ఏమూలకు సరిపోవటంలేదు కోఆపరేటివ్ సొసైటీలద్వారా వ్యవసాయదారులకు పొలుసరి అప్పులివ్వబడతాయని ఈ సవరణ బిల్లులో సూచించబడింది ఋణతీర్మానానికి పెట్టేగడువును పెంచాలని 14 ఏళ్ల బిల్లే అనిచ్చిన్నంగా ఆందోళన చేయగా చేటికి కోరికకొంతవరకు సఫలమైంది.

కొంతవరకు అని ఎందుకంటున్నామంటే, గడువుకాలాన్ని 9 నెలలనుంచి 12 నెలలకు పెంచటం ఒక మహాకార్యంకాదు మా దృష్టిలో ఈ గడువును ఇంకా పెంచటం అవసరం భూమి తనఖాబాంకుల విషయంలోకూడా గడువుకాలాన్ని తగినంత మేరకు పెంచాలి గ్రామప్రాంతాల్లోను పట్టణప్రాంతాల్లోను పబ్లిసిటికు చాలా లేదా ఉంటోంది ఈ వ్యత్యాసాన్ని నిర్మూలించకూలిస్తే గ్రామప్రాంతాలలో కూడా బాంకింగు సంస్థలను విరివిగా నెలకొల్పాలి" దాసుగారూ కృష్ణమాచారిగారుకూడా బిల్లు చాలా అసమగ్రంగా ఉందనీ, గ్రామప్రజల అవసరాలను ప్రభుత్వం తగినంతగా కనిపెట్టలేదని విమర్శించారు కృష్ణమాచారి గారు మాటాడుతూ దేశంలోని బాంకింగు సంస్థల నీతిగతులగురించి అనతికాలంలోనే దేశవ్యాప్తం కావర్సే జరిపించాలనీ, గ్రామప్రాంతాలకు కూడా బాంకింగు సౌకర్యాలను విస్తరింపజేసి తక్కువ వడ్డీమీద రైతాంగానికి విరివిగా ఋణాలు లభించేటట్లు చెయ్యాలనీ అన్నారు

రోహిణీకుమార్ చౌదరీ గారు ప్రసంగిస్తూ, రిజర్వు బాంకు కేవలం పెట్టుబడిదార్లకు మాత్రమే ఉపయోగపడే సంస్థగా ఉంటే లాభంలేదనీ, ప్రజాసామాన్యానికి సహాయం చేయగలిగినప్పుడే రిజర్వుబాంకు ఉనికి సార్థకం అవుతుందనీ అన్నారు

అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ, రిజర్వు బాంకు కేవలం ఒక పెద్దఎత్తు పేరిన్న బాంకులా వ్యవహరిస్తోందనీ, ఆర్థికంగాను పారిశ్రామికంగాను దేశంయొక్క అభివృద్ధికి అనువైన పరిస్థితులను కల్పించవలసిన బాధ్యత అంతా నిజానికి రిజర్వు బాంకు మీదనే ఉన్నదనీ అన్నారు.

రిజర్వుబాంకు చట్టానికి ఈ బిల్లులో ప్రతిపాదించిన మరికొన్ని సవరణలు ఇవి

అంతర్జాతీయ బాంకులో చేరేటట్లు కొనడానికి ఒక సవరణ అవకాశం కల్పిస్తోంది.

ఇంకోసవరణ స్థానిక ఆర్థికవ్యాపార పరిస్థితులగురించి ప్రతి పెడ్యూల్డు బ్యాంకు వారం వారం నివేదికలు పంపుతూ ఉండాలని నిరేశిస్తున్నది

షెడ్యూల్డు బాంకులకు సంబద్ధ ఉండవలసిన కనీస డిపాజిట్లు అని తమ అకౌంట్లగురించి పంపవలసిన వార్షిక నివేదికలు ఇంకా ఇటువంటి విషయాలకు సంబంధించిన నిబంధనలను అవసరోచితంగా ఒక్కొక్క బాంకు విషయంలో సడలించడానికి మరో సవరణ అధికారం ఇస్తున్నది

సెలెక్టుకమిటీలో ఈ క్రిందివిధంగా బిల్లుకు ఇంకో రెండు కొత్త సవరణలు ప్రతిపాదించబడతాయి: ఒకటి, గవర్నరు లేనప్పుడు గవర్నరు స్థానానికి డెప్యూటీ గవర్నరు వ్యవహరిస్తాడు, తాత్కాలికంగా గవర్నరు అధికారాలన్నీ ఆయనకు సంక్రమిస్తాయి.

రెండు, అడిగిన రెండురోజుల్లోగా బాంకులు తమ అకౌంట్లు పంపాలని పాతచట్టంలో ఒక నిబంధన ఉంది ఈ గడువును ఇప్పుడు 5 రోజులకు పొడిగించటం అవుతుంది అవసరమైతే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో 10 రోజుల వరకుకూడా పొడిగించటానికి సౌకర్యం కల్పించ బడుతుంది.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జబ్బుగా లేడట

కరాచి, నవంబరు 22 "సూంట్ సోమరి శైలులో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ప్రమాదకరమైన జబ్బుస్థితిలో ఉన్నట్లు భారతీయ పత్రికలలో వెలువడిన వార్త అసత్యం" అని పాకిస్తాన్ ప్రభుత్వం గత రాత్రి ప్రకటించింది "గఫార్ ఖాన్ ఆరోగ్యంగా ఉన్నాడు తన తండ్రిని చూడనివ్వ వలసిందిగా గఫార్ ఖాన్ కుమార్డు ప్రభుత్వాన్ని అనుమతి కోడాడు. అనుమతి యివ్వబడింది" అని ప్రభుత్వ ప్రకటనలో తెలుప బడింది

అఖిలభారత చేనేతవారి ఆందోళన ప్రదర్శన

రంగాగారి ప్రకటన

ఢిల్లీ, నవంబరు 21 అఖిలభారత చేనేతగ్గముల నేతపనివాండ్ల కాంగ్రెసు దేశమంతటను ప్రశాంతంగా అధిక్షేపణ ప్రదర్శనములను డిసెంబరు రెండవ వారములో జరుపనిశ్చయించిరి. చేనుగ్గముల నేతపనివాండ్లకు తగినంత సమృద్ధిగా నూలును సప్లయిచేయకపోవుటవల్ల నేతపనివాండ్లు అర్ధాకలితో కష్టాలు అనుభవించుచున్నారనియు, చిరకాలమునుండి వారు అనుభవించుచున్నట్టి యీ కష్టమును తొలగించుటలేదనియు, జిల్లా అధికారులకును, కేంద్ర ప్రభుత్వమునకును నివేదించు నిమిత్తమై యీ అధిక్షేపణ ప్రదర్శనములను జరుపనిశ్చయించిరి

ఈ విషయమై ప్రొఫెసరు యన్ జి రంగాగారిట్లు ప్రకటించుచున్నారు. రమారమి 25 లక్షల చేనుగ్గములు తగినంత నూలు సప్లయిలేకాక అచేనుగ్గములు పనివాండ్లు అష్టకష్టాల ననుభవించుచున్నారు వారికి తగినంత నూలును ఇండియా గవర్నమెంటు సప్లయిచేయనట్లుగా నేను చేయలేకపోతిని అందువల్ల యీ అధిక్షేపణ ప్రదర్శనములను జరుపుటకు నేను అంగీకరించవలసివచ్చినది మగ్గాలమీద ఎక్కువ పరకును ఉత్పత్తి చేయుటకు చేతపనివాండు పడేదించుకొన్నిన్ని పనులన్నియు వ్యర్థములయ్యెను వారికి సంవత్సరాలకొలదిగా చేతినిండా పనిలేదు. పనివాండు అర్ధాకలితో జీవించుచున్నారు కోటేనుకు చేతపనివాండ్ల దుర్గతి గమనించుట గవర్నమెంటుయొక్క కనీసపు ధర్మము. వారికి కావలసిన నూలును అన్నింటికంటె ప్రప్రథమముగా గవర్నమెంటు సప్లయి చేయవలసియున్నది.

తెనాలిలో ఆంధ్రరాష్ట్ర రాజకీయబాధితుల మహాసభ

తెనాలి, నవంబరు 21: ఆంధ్రరాష్ట్ర రాజకీయబాధితుల మహాసభ ఈ 28 వ ఇక్కడ జరుగనున్నది. సభకు కళా వెంకట్రావుగారు అధ్యక్షత వహిస్తారు. మౌలానా లాల్ గౌతమ్ గారు సభను ప్రారంభిస్తారు ముఖ్యమంత్రి పి ఎస్ కుమారస్వామిరాజా, మంత్రులు కల్లూరి చంద్రమౌళి, నీలం సంజీవరెడ్డిగార్లు, ఎం పల్లంరాజు, ఎం బాపిసీడు, పాగి విజయరామరాజు మొదలగు ప్రముఖులు సభలకు హాజరు కానున్నట్లు ఆహ్వానసంఘ కార్యదర్శి ప్రకటిస్తున్నారు

పెట్టబంలేదని విమర్శించారు కృష్ణమాచారి గారు మాటాడుతూ దేశంలోని బాంకింగు సంస్థల నీతిగతులగురించి అనతికాలంలోనే దేశవ్యాప్తం కావర్సే జరిపించాలనీ, గ్రామప్రాంతాలకు కూడా బాంకింగు సౌకర్యాలను విస్తరింపజేసి తక్కువ వడ్డీమీద రైతాంగానికి విరివిగా ఋణాలు లభించేటట్లు చెయ్యాలనీ అన్నారు

రోహిణీకుమార్ చౌదరీ గారు ప్రసంగిస్తూ, రిజర్వు బాంకు కేవలం పెట్టుబడిదార్లకు మాత్రమే ఉపయోగపడే సంస్థగా ఉంటే లాభంలేదనీ, ప్రజాసామాన్యానికి సహాయం చేయగలిగినప్పుడే రిజర్వుబాంకు ఉనికి సార్థకం అవుతుందనీ అన్నారు

అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ, రిజర్వు బాంకు కేవలం ఒక పెద్దఎత్తు పేరిన్న బాంకులా వ్యవహరిస్తోందనీ, ఆర్థికంగాను పారిశ్రామికంగాను దేశంయొక్క అభివృద్ధికి అనువైన పరిస్థితులను కల్పించవలసిన బాధ్యత అంతా నిజానికి రిజర్వు బాంకు మీదనే ఉన్నదనీ అన్నారు.

రిజర్వుబాంకు చట్టానికి ఈ బిల్లులో ప్రతిపాదించిన మరికొన్ని సవరణలు ఇవి

అంతర్జాతీయ బాంకులో చేరేటట్లు కొనడానికి ఒక సవరణ అవకాశం కల్పిస్తోంది.

ఇంకోసవరణ స్థానిక ఆర్థికవ్యాపార పరిస్థితులగురించి ప్రతి పెడ్యూల్డు బ్యాంకు వారం వారం నివేదికలు పంపుతూ ఉండాలని నిరేశిస్తున్నది

షెడ్యూల్డు బాంకులకు సంబద్ధ ఉండవలసిన కనీస డిపాజిట్లు అని తమ అకౌంట్లగురించి పంపవలసిన వార్షిక నివేదికలు ఇంకా ఇటువంటి విషయాలకు సంబంధించిన నిబంధనలను అవసరోచితంగా ఒక్కొక్క బాంకు విషయంలో సడలించడానికి మరో సవరణ అధికారం ఇస్తున్నది

సెలెక్టుకమిటీలో ఈ క్రిందివిధంగా బిల్లుకు ఇంకో రెండు కొత్త సవరణలు ప్రతిపాదించబడతాయి: ఒకటి, గవర్నరు లేనప్పుడు గవర్నరు స్థానానికి డెప్యూటీ గవర్నరు వ్యవహరిస్తాడు, తాత్కాలికంగా గవర్నరు అధికారాలన్నీ ఆయనకు సంక్రమిస్తాయి.

రెండు, అడిగిన రెండురోజుల్లోగా బాంకులు తమ అకౌంట్లు పంపాలని పాతచట్టంలో ఒక నిబంధన ఉంది ఈ గడువును ఇప్పుడు 5 రోజులకు పొడిగించటం అవుతుంది అవసరమైతే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో 10 రోజుల వరకుకూడా పొడిగించటానికి సౌకర్యం కల్పించ బడుతుంది.

కమ్యూనిస్టు చైనాలో ప్రజల దుస్థితి

1-వ పేజీ తరువాయి

కాలు చైనా సంస్కృతీసారితిలను తుడిచిపెట్టడానికి పెకింగు ప్రభుత్వంవారితో పాటు కరించి కృషి చేస్తున్నదనీ ఆయన చెప్పాడు

అమెరికా సమర్థన

జాన్ ఫాస్టర్ డ్యూల్స్ ఇలా చెప్పాడు - "1945 లో చైనా, రష్యాలమధ్య ఏమి జరిగిందో తెలుసుకోవడం అవసరం పరిశీలక సంఘంలో సభ్యులుగా పనుర్థులైనవారిని లిటిల్ అసెంబ్లీ నియమించాలి

"ఆయాదేశాల ప్రజల జాతీయ వాదలక్ష్యాల సాధనకుతోడ్పడి, వలస ప్రభుత్వాలపై వారు తిరుగుబాటుచేసేటట్లు చేయడం సోవియెట్ విధానంలోని మొదటిదశ జాతీయ వాదాన్ని అణచి వేసి, బాటిని సోవియెట్ విధానానికి అంకితమైన దేశాలుగా చేయటం రెండవదశ

ఆసియాలో మొదటిదశ చాలవరకు పూర్తి అయింది. కాని, స్టాలిన్ ఆశించినట్లు సాయుధ విప్లవాలవల్ల కాక, శాంతియుతమైన విప్లవాలవల్ల ఎనిమిది దేశాలు స్వతంత్రమైనవి పరిశీలక సంఘంవారి కృషి ఫలితంగా సోవియట్ పాక్షాన్యవాదం బయటపడవచ్చు"

అనంతరం రాజకీయ సంఘసమావేశానికి వాయిదా పడింది

సోవియట్ ప్రతినిధి ఖండన

డా॥ టిసియాంగ్ ఆరోపణలు అబద్ధాలు, కల్పితవిషయాలని ఖండిస్తూ సోవియట్ ప్రతినిధి జాకోబ్ మాలిక్ ఇలా చెప్పాడు -

కొరియాంటాంగ్ సంపుతో సమితి ఇంకా సంబంధం కలిగిఉండడంకాని, పరిశీలకసంఘము నియమించడం కాని అనవసరం

కొరియాంటాంగ్ ఆరోపణలు పరిఅయినవి కావని సోవియట్ యూనియన్ ఇదివరకే ఋజువు పరచినది

అమెరికా చైనాపై దురాక్రమణచేసింది కొరియాలో అమెరికా చేసినదురాక్రమణ రష్యాప్రోత్సాహంతో జరిగినది కాదు

ఇక్కడ ప్రస్తావన జరిగిన విషయాలన్నీ చైనాకు సంబంధించినవి. వాటిలో సమితి కోక్యం చేసుకొనడానికి వీలులేదు

"ఆసియాప్రజలు ఈనాడు స్వాతంత్ర్యం కోరుతున్నారు

మాస్కోను విమర్శించినంతమాత్రం చేత పరిస్థితి మార్పుచెందదు"

లిటిల్ అసెంబ్లీ, శాంతిపరిశీలకసంఘాలు ఉన్నప్పుడు మరోకసంఘం నియమించడం అనవసరమని సిరియాప్రతినిధి చెప్పాడు.

చైనాప్రతిపాదన ఆచరణసాధ్యంకాని కారణంచేత తటస్థంగా ఉంటుందని ఈజిప్టుప్రతినిధి ప్రకటించాడు

చైనాలో సంఘటనలవల్ల ప్రపంచంలో విషమ పరిణామాలు సంభవించవచ్చునని, అందువల్ల చైనాప్రతిపాదనను తాయ్‌లాండు బలపరుస్తుందనీ తాయ్‌లాండు ప్రతినిధి చెప్పాడు.

భారత కాంగ్రెసులో హైదరాబాద్‌కు స్థానం

1-వ పేజీ తరువాయి

రుసుము వసూలుచేసే పద్ధతి 1920 నుంచి అమలులో ఉంది; మొన్న మొన్నటికే రెండు సార్లు సంవత్సరాల క్రితం బొంబాయిలో జరిగిన ఏ ఐ సి సి. ప్రత్యేక సమావేశంలో ఈ పద్ధతికి స్వస్తి చెప్పబడింది

నేటి కార్యవర్గ సమావేశానికి ఈ క్రింది సభ్యులు హాజరైనారు:

పండిట్ నెహ్రూ సర్దార్ పటేలు, రాజాగోపాలాచారి, మౌలానా ఆజాద్, జగ్జీవన్‌రామ్, గోవిందవల్లభ్ పంత్, ఎన్ జి రంగా, కళా వెంకట్రావు, కామరాజ్ నాడార్, శ్రీమతి పుష్పావతి, మొరార్జీ, మోహన్ లాల్, గాడిస్, గోకుల్ లాల్, అళావా, సిద్ధినాథ్ శర్మ, అతుల్యఘోష్ పేర్ గోవిందదాస్, బి ఎస్ హిరే, లక్ష్మీ నారాయణ్ శుధాంశు, ఎస్ కె పాటిలు

సర్దార్ ప్రతాప్ సింగ్ గారు ప్రొద్దుటి సమావేశానికి అందుకోలేకపోయారు

ప్రత్యేకంగా ఆహ్వానించబడిన ఆరుగురిలోను ఈక్రింజెప్పిన ఏడుగురు మాత్రమే హాజరుకాగలిగారు డా॥ పట్టాభి సీతారామయ్య శంకర్‌రావ్ దేవ్, డి పి. మిశ్రా, హరికృష్ణమెహతాబ్, విశ్వనాథ్ దాస్ ఆ హూతులలో ఒక రైన డా॥ బి సి రాయ్‌గారు జరూరు పనిలో ఉండటంచేత సమావేశానికి రాలేకపోయారు.

ఉద్యోగ వార్తలు

చెన్నపట్నం, నవంబరు 22 యం జి రాజారావ్ ఐ ఎ యస్ గారు నెల్లూరులో ఎస్టేట్ లయిజాన్‌గా నెలిల్కొంటు అసిస్టెంటు కలెక్టరుగా నియమింపబడిరి

శ్రీ జి సత్యనారాయణగారు రిసెర్చు శాఖ తాత్కాలిక సూపర్నెంటు అడిషనల్ అసిస్టెంటు సెక్రటరీ గా నియమింపబడిరి

శ్రీ యస్ రామయ్యపిళ్ళగారు తిరుపతి లో తాత్కాలిక పోలీసు డిప్యూటీ సూపర్నెంటు పశ్చిమ గోదావరిజిల్లాకు మార్పబడిరి

డా॥ మిసస్ ఇందిరా రామమూర్తిగారు ఆసరరి అసిస్టెంటు మెడికల్ ఆఫీసరు గ (సీనియర్) డా॥ మిసిస్ వర్గీస్ గారు ఆసరరి అసిస్టెంటు మెడికల్ ఆఫీసరు (జూనియర్) గా కస్తూర్బాగాంధి ఆసుపత్రి (మదరాసు) లో రయ్యేండ్లకాలమునకు నియమింపబడిరి.

జయప్రకాశ నారాయణ్ జే. బి. కృపలానీగార్ల సమాలోచనలు

ఢిల్లీ, నవంబరు 21 సోషలిసుపార్టీ నాయకులకు జయప్రకాశ్ నారాయణ గారును, కాంగ్రెస్ డెమొక్రాటిక్ పార్టీకి అధ్యక్షుడగు జే బి కృపలానీ గారును సుమారు ఒక గంట సేపు ఇక్కడ సమావేశమై పరస్పర సమాలోచనలు జరిపిరి బ్లాకు మార్కెటు వ్యాపారము మున్





రెండువిధములుగా ముఖ్యమైన ఒక ఆహారపదార్థము

శక్తినేకాకుండ శక్తివిలువనుకూడ సరఫరాచేయుటయే శరీరములో క్రొవ్వుపదార్థముయొక్క ముఖ్యమైన పనియని మనకు తెలుసును. క్రొవ్వుపదార్థము మరియొక ముఖ్యపనిని చేయుచున్నదని బహుశః అంతగా తెలియుటలేదు అదేమిటంటే కొన్ని విటమినులను మరియు లోహములను గ్రహించుకొనే టందుకు శరీరమునకు అది సహాయపడును క్రొవ్వుపదార్థము లేనిచో ఇవి సరిగా గ్రహించుకొనబడవు మరియు అంతవరకు అవి వ్యర్థమైపోవును కాబట్టి మన ప్రతిదినపు ఆహారములో క్రొవ్వుపదార్థము ఒక అవశ్యకమైన ఆహారపదార్థము దురదృష్టవశాత్తు ఇండియాలో ఒక్కొక్కదినమునకు ఒక్కొక్కని క్రొవ్వుపదార్థముయొక్క సరాసరి వాడకము ¼ ఔన్సు అయితే సామాన్య ఆరోగ్యమునకు 2 ఔన్సులు అవసరము కాబట్టి క్రొవ్వుపదార్థమును ఇంక ఎక్కువగా వాడుట అవసరము మిక్కిలి శుభ్రమైనటువంటియు, మిక్కిలి ఆరోగ్యకరమైనటువంటియు మిక్కిలి శుద్ధమైనటువంటియు మరియు మిక్కిలి సురక్షితమైనటువంటియునైన క్రొవ్వు పదార్థములో వనస్పతి ఒకటి కాకనూనెలు పరిశుద్ధముగాను శుద్ధపరుపులోను చేయబడి వనస్పతి తయారుచేయబడుచున్నది కనుకవలన దాని రుచి వృద్ధియగును. వనస్పతి (యూరప్, యునైటెడ్ స్టేట్స్‌లోని మార్గెరీన్ మరియు షార్టెనింగ్‌వంటిది) అన్నివిధములైన వరటలకు తగినటువంటిది దాని రుచి ఇంపుగా నుండును. చూచుటకు ఆకర్షకముగా నుండును. మరియు ఎక్కువకాలము క్రొత్తగా నుండును సాధారణముగా సీలుచేయబడిన డబ్బాలలో అమ్మబడుటచే అది మలినమునుండి సురక్షితముగా నుండును

వనస్పతి

ఆరోగ్యమునకు, సౌకర్యమునకు మరియు మితవ్యయమునకు

వనస్పతి మేన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ ఇండియావారిచే ప్రచురింపబడినది

VMA 19-169 TL

పెదముత్తేవిపై కమ్యూనిస్టుల దాడికేసు

17 గురు ముద్దాయిలకు శిక్ష: 6 గురి విడుదల

బందరు, నవంబరు 16: దివి తాలూకా పెదముత్తేవిపై 1948 నవంబరు 10 న జరిగిన కమ్యూనిస్టుదాడి కేసును స్థానిక అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారు విచారించి, 17 మంది ముద్దాయిలకు శిక్ష విధించుచు 6 గురిని విడుదలచేయుచు తీ 11 న తీర్పు చెప్పిరి

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ముద్దాయిలు మరి 200 మందితో ఆక్రమణసంఘముగా ఏర్పడి, బరిసెలు, కారలతో ఆ శాంతి పెదముత్తేవిపై దాడిచేశారు. ఈ దాడి ఫలితంగా ప్రాసిక్యూషన్ సాక్షులు (1) యల్ గంగయ్య, (2) ఈ రామశేషయ్య, (3) కె గోపాలం, (4) ఈ. సర్వజ్ఞారాయణ, (5) యస్. లక్ష్మీనారాయణ, (6) డి రామకోటయ్య, (7) డి ఆంజనేయులు, (8) సి హెచ్. బాపిరాజు, (9) యల్. లక్ష్మీనారాయణ, (10) గోవాడ ఏడుకొండలు, (11) వాడ అర్జునుడు, (12) మండ వెంకటేసు, (13) మండి కృష్ణయ్య, (14) మండి పోతయ్య, (15) వాడ వెంకటరత్నం, (16) జాస్తి వెంకట్రామయ్య, (17) బి పుయ్యారు మొత్తం 17 మందికి దెబ్బలు తగిలినవి. కాంగ్రెసువారిని, వారి అభిమానులను కొట్టాలను ఉద్దేశముతో ఈ దాడి జరిగెను

హామీదారు పోలీసు పర్కిలో ఇన్‌స్పెక్టరు 25 మందిపై ఐ పి సి 147, 148, 323, 324 325, 352, 450, 451, 458, 34, 120 బి, 149 సెక్షనులు క్రింద ఛార్జి దాఖలు చేసెను. కాని 1 వ ముద్దాయి కొర్ల వెంకటేశ్వరరావు పరారీలో యుండుటచేతను, 4వ ముద్దాయి కొర్ల చంద్రశేఖరరావు, డిటెన్యూగా మద్రాసు పెనిటెంషియరీలో చికిత్స పొందుచూ వచ్చుటకు వీలులేనందునను వారి దద్దరిపై కేసు వేరుచేయబడి 26 మంది ముద్దాయిలను విచారించడమయ్యెను ప్రాసిక్యూషన్ తరపున 31 మంది సాక్షులను ముద్దాయిల తరపున ఒకరిని విచారించిరి ముద్దాయిలలో చాలామంది నేరము చేయలేదని, కొంతమంది ప్రాసిక్యూషన్ సాక్షులకు తమకుగల విరోధములవల్ల ఈ కేసులో తమను చేర్చిరని, కొంతమంది నేరము జరిగినప్పుడు తాము యితర గ్రామములలో యున్నామని వాదించిరి.

మేజస్ట్రేటుగారు తీర్పులో దాడిజరుగలేదని గాని, 17 మంది ప్రాసిక్యూషన్ సాక్షులకు దెబ్బలు తగిలలేదని గాని ముద్దాయిలు వాదించలేదనీ, ముద్దాయిలతరపు అడ్వకేటు తనకు ఉత్తరవు లేనందున తాను వాదించదలచనారనీ, ప్రాసిక్యూషన్ సాక్ష్యము స్పష్టముగా నుండుటయేగాక, అతిశయములుగాని, కల్పితములుగాని లేవని తెల్పుచున్నదనీ, అందువల్ల ప్రాసిక్యూషన్‌వారి వాదనను తాము నమ్ముచున్నారనీ నుడివిరి ముద్దాయిలందరూ ఏ పరిస్థితులలో దాడిసమయములో వున్నారో ఋజువుకానందున వారిపై నేరము తీసివేయడమైనది ముద్దాయిలు (18) బి సుబ్బులు, (19) ఎ. భాస్కరరావు, (20) జి అప్పయ్య, (21) జి బాలకోటయ్య, (22) జి అర్జునుడు, (24) యక్క వెంకటేసులపేర్లు గ్రామమునకు రిపోర్టులో లేకపోవడమును, ఈ ముద్దాయిలను నేరమునకుపయోగించిన ఆయుధములలో చూచామన్న సాక్ష్యము బలముగా లేకపోవడంచేత వారిని విడుదలచెయ్యడమైనది ముద్దాయిలు కె భాస్కరరావు, కె రామకోటయ్య, జి గాలిబు, జి వెంకటేసు, జి శ్యాం, డి మారయ్య, జి వెంకయ్య, ఎన్ మల్లికసుములు, పి వెంకటేశ్వర్లు, యస్ బిచ్చం, ఎన్ పోతరాజులకు తలా 6 మాసములు, కె వీరభద్రయ్య, ఎన్ గిరయ్య కొమకళస్వామి, జి పథానియెలలకు తలా ఒక సంవత్సరము, 8 వ ముద్దాయి కె చినవెంకటేశ్వరరావు, 18 వ ముద్దాయి ఎన్ గిరయ్యలకు చెరొక 18 మాసములు కఠినకారాదుదిండనమైనవని అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరు ఎ. వి పోతేశ్వరశర్మగారు, చల్లపల్లి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు సహాయముతో ప్రాసిక్యూషన్ తరపునను, అడ్వకేటు రాము లక్ష్మీపతిగారు ముద్దాయిలతరపున వాదించిరి

మైనరు బాలిక అపహరణ నేరం

కాళహస్తి మేజస్ట్రేటు కోర్టులో 5 గురిపై కేసు

కాళహస్తి, నవంబరు 20 మైనరు బాలికను అపహరించారని 5 గురిపై పెట్టిన ఒక కేసు స్థానిక సబ్ మేజస్ట్రేటు కోర్టులో విచారణకు వచ్చింది నేడు అపహృత బాలికను, ఆమె తండ్రిని విచారించడమయింది

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం చెంగల్పట్టు జిల్లా అరణి గ్రామస్థుడు గోవిందస్వామి కుమార్తె సుభద్రమ్మకు 14 ఏండ్లు పుట్టినాయి కాలాకా కొప్పేడు గ్రామస్థులు గోపతి వరదమ్మ, మరి నలుగురు అపాలికన తల్లిదండ్రులకు తెలియకుండా తీసుకు పోయారు కడపజిల్లా లావన్నూరులో క్రిష్టపాటి వెంకటరెడ్డికి అపాలికను రూ 300/ లకు విక్రయించి, వివాహము చేయ నిశ్చయించారు రూ 210/ లు బదులు నాకూడా పుచ్చుకున్నారు

పోలీసులు ముద్దాయిలను అరెస్టు చేసి బాలికపై విడుదల చేశారు. (స్వ వి)

అమలాపురం నియోజకవర్గ సభ్యత్వం

24 న తూ. గో. జిల్లా కాంగ్రెసు సమావేశం

కాకినాడ, నవంబరు 21. తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శి ఆకుల బుల్లిస్వామిగారు ఇలా వ్రాస్తున్నారు

"తూర్పు గోదావరిజిలా కాంగ్రెసువారి యాజమాన్యాన కాకినాడ, అమలాపురం, పిఠాపురం తాలూకాల కాంగ్రెసు కమిటీల సమావేశం అమలాపురం కోనసీమ సెంట్రల్ బ్యాంకులో ఈ 24 న జరుగుతుంది కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ గారి ఆదేశానుసారం కళా వెంకటరావుగారు ఖాళీచేసిన నియోజకవర్గ సభ్యత్వానికి అభ్యర్థుల ఎన్నిక ఈ సమావేశంలో జరుగగలదు"

'వచ్చే ఎన్నికలలో ఎక్కువస్థానాలివ్వాలి'

కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి ఆంధ్ర వ్యవసాయకూలీల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, నవంబరు 21: వయోజన ఓటింగుపద్ధతిలో ఓటర్ల లో నూటికి 75 మంది వ్యవసాయకూలీ జాతులవారే కనుక వచ్చే ఎన్నికలలో ఎక్కువ స్థానాలకు వారిని అభ్యర్థులుగా నిలపెట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గాన్ని కోరుతూ, ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ యూనియన్ మహాసభవారు తీర్మానించారు.

వేములవాడ కూర్మయ్యగారి అధ్యక్షతన మొన్న పార్వతీపురంలో జరిగిన ఈ మహాసభలో ఈ దిగువ తీర్మానాలు కూడా చేశారు: కంట్రోళ్లు తొలగించాలి కనుక రప్పసంఘ నిఘార్థులను అదరణలో పెట్టాలి పోరంబోకులు, బంజర్లు భూములు లేనివారికి మంజూరు చేయాలి.

చీకటి పరకు రామజాయుడుగారి వందనాలతో సభ ముగిసింది.

జిల్లా సంఘసభ

శ్రీకాకుళంజిల్లా వ్యవసాయకూలీ యూనియన్ మహాసభ పార్వతీపురంలో నే ఎం. జోసెఫ్ గారి అధ్యక్షతను జరిగింది. ఉండ్రు సుబ్బారావుగారు ప్రారంభోపన్యాసం చేశారు ఎన్ సుబ్బయ్య, ఎన్ పి హెచ్ వెంకన్న, వి అప్పలనరిగార్లు ఉపన్యసించారు. (స్వ వి)

పశ్చిమ గోదావరిలో ముఖ్యమంత్రి పర్యటన

ఏలూరు, నవంబరు 19: ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజా గారు యీ నెల 27 28 29 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటనం చేయనున్నారు. జిల్లాలోని కాంగ్రెసు సంస్థలూ, యితర సంస్థలూ కాంగ్రెసు సేవకులూ యాజమాన్యంలో ఈ కార్యక్రమంతో సహకరించి, పర్యటనం జయప్రదం చేయవలసిందని ప గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరాజుగారు విజ్ఞప్తిచేయదుచున్నారు

కార్యక్రమం నవంబరు 27 సా 6 గం ఏలూరు చేరుట పౌరస్వాగతము, బహిరంగ సభ, 28 ఉ 7-30 నుంచి చింతలపూడి, ధర్మాజీగూడెం, సీతానగరం పర్యటన 11 దాలకు ఏలూరు మ 3 గం లకు బయలుదేరి 8 గం లకు కొవ్వూరు, 6 గం లకు తణుకు, 7.40 కు తాడేపల్లిగూడెం 29 ఉ 8 కు పెంటపాడు, 9 కు గణపవరం, 10 కు భీమవరం కాలేజీ మునిసిపాలిటీల స్వాగతము, మ 2 30 కు లంకలకోడేరు, 3 జి న్నూరు, 4 కొడవలి పట్ల, 4 30 పాలకొల్లు పౌరస్వాగతము సా 7 నరసాపురం కాలేజీ యూనియన్ బోర్డు స్వాగతము, బహిరంగ సభ, 30 తూర్పు గోదావరి పర్యటన స్వ వి.

తాడేపల్లిగూడెం వద్ద శానిటోరియం నిర్మాణం

ప్రజలు 2 లక్షలు విరాళం ఇవ్వాలని ప్రభుత్వ సూచన

ఏలూరు, నవంబరు 18: తాడేపల్లిగూడెం మినహాన్రాయివద్ద నిర్మింపదలచిన శానిటోరియానికి, ప్రభుత్వానికి అచ్చటకల భూమి చాలదనీ, చుట్టుపక్కల భూమిని సంపాదించటానికి స్థానికులు రూ 2 లక్షలవరకూ విరాళాలు ఇవ్వవలసి వుంటుందనీ సర్జన్ జనరల్ గారు పశ్చిమ గోదావరిజిల్లా క్షయనివారణ సంఘానికి తెలియచేశారు

జిల్లాకలెక్టరు కె పి ఎల్ గ్విన్‌గారి అధ్యక్షతను జిల్లా క్షయనివారణ సంఘం నిన్న నిక్కడ సమావేశమైనప్పుడు సంఘ కార్యదర్శి జిల్లావైద్యశాఖాధికారి జి.ఎస్ శేషగిరిరావుగారు ఈ విషయం తెలియచేశారు. (స్వ వి)

మంగళగిరివిద్యార్థి సమ్మెవిరమణ

మంగళగిరి, నవంబరు 18 స్థానికహైస్కూలు విద్యార్థులు మొన్న ప్రారంభించిన సమ్మె యీరోజు ముగిసింది యీ మధ్యాహ్నము స్కూలుకు విద్యార్థులు హాజరైరి గుంటూరు రేంజిస్కూళ్ళ యిన్స్పెక్టరు ఈ సమ్మెవిషయములో జోక్యము కలుగజేసుకొని వారి కోర్కెలు నెరవేర్చెదరని హామీ యిచ్చినట్లు తెలిసినది. (స్వ వి)

అమలాపురం నియోజకవర్గ సభ్యత్వం

24 న తూ. గో. జిల్లా కాంగ్రెసు సమావేశం

కాకినాడ, నవంబరు 21. తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శి ఆకుల బుల్లిస్వామిగారు ఇలా వ్రాస్తున్నారు

"తూర్పు గోదావరిజిలా కాంగ్రెసువారి యాజమాన్యాన కాకినాడ, అమలాపురం, పిఠాపురం తాలూకాల కాంగ్రెసు కమిటీల సమావేశం అమలాపురం కోనసీమ సెంట్రల్ బ్యాంకులో ఈ 24 న జరుగుతుంది కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ గారి ఆదేశానుసారం కళా వెంకటరావుగారు ఖాళీచేసిన నియోజకవర్గ సభ్యత్వానికి అభ్యర్థుల ఎన్నిక ఈ సమావేశంలో జరుగగలదు"

'వచ్చే ఎన్నికలలో ఎక్కువస్థానాలివ్వాలి'

కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి ఆంధ్ర వ్యవసాయకూలీల విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, నవంబరు 21: వయోజన ఓటింగుపద్ధతిలో ఓటర్ల లో నూటికి 75 మంది వ్యవసాయకూలీ జాతులవారే కనుక వచ్చే ఎన్నికలలో ఎక్కువ స్థానాలకు వారిని అభ్యర్థులుగా నిలపెట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గాన్ని కోరుతూ, ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ యూనియన్ మహాసభవారు తీర్మానించారు.

వేములవాడ కూర్మయ్యగారి అధ్యక్షతన మొన్న పార్వతీపురంలో జరిగిన ఈ మహాసభలో ఈ దిగువ తీర్మానాలు కూడా చేశారు: కంట్రోళ్లు తొలగించాలి కనుక రప్పసంఘ నిఘార్థులను అదరణలో పెట్టాలి పోరంబోకులు, బంజర్లు భూములు లేనివారికి మంజూరు చేయాలి.

చీకటి పరకు రామజాయుడుగారి వందనాలతో సభ ముగిసింది.

జిల్లా సంఘసభ

శ్రీకాకుళంజిల్లా వ్యవసాయకూలీ యూనియన్ మహాసభ పార్వతీపురంలో నే ఎం. జోసెఫ్ గారి అధ్యక్షతను జరిగింది. ఉండ్రు సుబ్బారావుగారు ప్రారంభోపన్యాసం చేశారు ఎన్ సుబ్బయ్య, ఎన్ పి హెచ్ వెంకన్న, వి అప్పలనరిగార్లు ఉపన్యసించారు. (స్వ వి)

పశ్చిమ గోదావరిలో ముఖ్యమంత్రి పర్యటన

ఏలూరు, నవంబరు 19: ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజా గారు యీ నెల 27 28 29 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటనం చేయనున్నారు. జిల్లాలోని కాంగ్రెసు సంస్థలూ, యితర సంస్థలూ కాంగ్రెసు సేవకులూ యాజమాన్యంలో ఈ కార్యక్రమంతో సహకరించి, పర్యటనం జయప్రదం చేయవలసిందని ప గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరాజుగారు విజ్ఞప్తిచేయదుచున్నారు

కార్యక్రమం నవంబరు 27 సా 6 గం ఏలూరు చేరుట పౌరస్వాగతము, బహిరంగ సభ, 28 ఉ 7-30 నుంచి చింతలపూడి, ధర్మాజీగూడెం, సీతానగరం పర్యటన 11 దాలకు ఏలూరు మ 3 గం లకు బయలుదేరి 8 గం లకు కొవ్వూరు, 6 గం లకు తణుకు, 7.40 కు తాడేపల్లిగూడెం 29 ఉ 8 కు పెంటపాడు, 9 కు గణపవరం, 10 కు భీమవరం కాలేజీ మునిసిపాలిటీల స్వాగతము, మ 2 30 కు లంకలకోడేరు, 3 జి న్నూరు, 4 కొడవలి పట్ల, 4 30 పాలకొల్లు పౌరస్వాగతము సా 7 నరసాపురం కాలేజీ యూనియన్ బోర్డు స్వాగతము, బహిరంగ సభ, 30 తూర్పు గోదావరి పర్యటన స్వ వి.

పార్టీపై నిషేధం తొలగించినప్పటికీ కమ్యునిస్టులపట్ల ప్రభుత్వవైఖరిమారదు

విజయవాడలో సంజీవపిళ్లైగారి అభిభాషణ

విజయవాడ నవంబరు 21: కమ్యూనిస్టు పార్టీమీది నిషేధాన్ని తొలగించినంత మాత్రాన, వారిపట్ల ప్రభుత్వం నేడు తీసుకొంటున్న చర్యలలో మార్పు ఎంతమాత్రమూ రాబోదని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ సంజీవపిళ్లైగారు ఇక్కడి ఒక సమావేశంలో అన్నారు

క్రిమినల్ లా సవరణచట్టం రాజ్యాంగానికి విరుద్ధం కాబట్టి అది చెల్లనేరదని మద్రాసు హైకోర్టువారు యిచ్చిన తీర్పు ఫలితంగా నే యిప్పుడు కమ్యూనిస్టుపార్టీమీది నిషేధాన్ని తొలగిస్తున్నారు హైకోర్టువారి ఈ తీర్పుపై మద్రాసుప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేయనున్నది కమ్యూనిస్టుల ప్రతిచర్యను ప్రభుత్వం ఇంకానిశితంగా పరిశీలిస్తుంది. రాజీయాలకు సంబంధించినవైనా, కాకపోయినా ఏ పార్టీ కానీ, ముఠా కానీ రాజ్యాంగానికి విరుద్ధమైన హింసాత్మక చర్యలకు దిగినప్పుడు ప్రభుత్వంవారిని తప్పక అరికట్టుతుందని సంజీవపిళ్లైగారు అన్నారు.

కొన్ని కొన్ని దుర్ఘటనలు జరిగినట్లుగా నెల్లాడి అయిన గుంటూరు జిల్లాలోని ప్రాంతాలలో శాంతి రక్షక శక్తులు పెచ్చించినట్లు కూడా సంజీవపిళ్లైగారు అన్నారు

ఆంధ్ర పరిషద్దు ప్రాంతంలో 4 రోజుల సంచార కార్యక్రమాన్ని నిన్నటితో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ గారు పూర్తి చేసుకొన్నారు. (యు. సి ఐ)

వినుకొండ పల్నాడు తాలూకాలలో పర్యటన

గుంటూరు, నవంబరు 18 పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ సంజీవపిళ్లైగారు మొన్నటిదాకా వచ్చారు కమ్యూనిస్టు దొమ్మీకేసురిఅయిన కారంపూడి గ్రామము, వినుకొండ, పల్నాడు తాలూకాలు చూచివచ్చారు. తరువాత పత్రికావిలేఖరుల గోష్ఠిజరిపారు. కమ్యూనిస్టు ప్రమాదమెంత తీవ్రముగా నున్నదో చూచి తెలుసుకొనుటకు, ఆప్రమాదము పెడుర్కొనుటకు పోలీసులు తీసుకొన్న చర్య ఎంతవరకు సరిపోవునో పరిశీలించుటకు యీ పర్యటన ఏర్పాటు చేసుకున్నామన్నారు. కమ్యూనిస్టులు కిరాతక చర్యలు జరిపివోయిన తరువాత పోలీసుబలంపోయి నేరస్థుల పట్టుకొనుటకు ప్రయత్నించడంవల్ల అంతప్రయోజనం వుండదు అసలు అటిచర్యలు జరుగకుండా చేయుటకొరకు తీవ్రమయినశిక్ష జరగాలి దీనికి శత్రువులెప్పుడు, యెక్కడ, యేమిచేయునో చేయుట కవకాశమున్నదో నుండుగనే తెలుసుకొనుట కవకాశమున్నదో అన్నారు.

గుంటూరుజిల్లాలో యింకా కొన్నిచోట్ల దుండగులు చురుకుగానే యున్నారు ప్రజలలో యింకా కొంతమంది జరిగే పోలీసుజారి పౌరుషములు చేస్తూ, సమాచారములు తెల్పుచు వారికి తోడ్పడుచున్నారు. అయితే మొత్తంమీద ఇప్పుడు ప్రజల్లోకూడ చాల మార్పువచ్చిందని చెప్పవచ్చు తమ బాధ్యత లేమిటో తెలుసుకొని పోలీసులతో సహకరించి పనిచేస్తున్నారు పోలీసు కార్యక్రమం సరిఅయిన పద్ధతిలో జరుగుతున్నది ఇక రెండు మూడు నెలలలో కమ్యూనిస్టుదీడను పూర్తిగా నిర్మూలించగలమని అశించవచ్చు నన్నారు.

ప్రజల్లో పుత్సాహం కలిగించేందుకు కొంత ప్రయత్నం జరుగుతున్నదని, చాలాలోపలి పల్లెగ్రామాల్లోని ప్రజలకు కమ్యూనిస్టులవృత్తాంతము తెలిపి ఇంకా అనేకవిధములుగా పోలీసులతో సహకరించినట్లయితే వారికిగౌరవ బహూకరణాది యోగ్యతలు లభించగల్గునట్లు కృషిజరుగుచున్నదని కూడ వి జి తెలియజేశారు పోలీసుల్లో అవినీతి పోగొట్టి, ప్రవర్తన వల్లనే పోలీసులు ప్రజలమన్ననలకు పాత్రులగునట్లు కృషిచేస్తామనీ, అవినీతి చీకటి బజారుల నిర్మూలనమునకు తీవ్రకృషిచేస్తామనీ కూడా అన్నారు.

ప్రభుత్వమువారు కమ్యూనిస్టులమీద నిషేదము తొలిగించుటవల్ల యేర్పడిపోవు పరిస్థితుల విషయమై ప్రశ్నింపగా, నిషేధం తీసివేయ్యగానే ఒక్కవారిగా, వెంటనే హింసాకాండకు పూనుకొనక పోవచ్చునని, రాజకీయ కార్యక్రమం ద్వారానే వారి హింసాకార్యక్రమము కట్టుదిట్టము చేసికొనుటకు ప్రయత్నించవచ్చునని, యేమైనను రాబోయేపరిస్థితుల జాగ్రత్తగా పరిశీలించుట చాలఅవసరమనీ అన్నారు

మూలపాడులో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రసంగం

విజయవాడ, నవంబరు 20 కమ్యూనిస్టు చర్యల ప్రతిఘటనకు కార్యక్రమాలను అన్వేషించే నిమిత్తం పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ టి జి సంజీవపిళ్లైగారు మొన్న మూలపాడు వచ్చారు చేయబడ్డ ఇద్దరు కమ్యూనిస్టులను కాల్చి చంపి శౌర్యసాహసాలు ప్రదర్శించిన కొంతమంది గ్రామస్థులకు బహిరంగ సభలోరు 1000/-ల బహుమానం ఇచ్చారు. కమ్యూనిస్టు నిర్మూలనంలో ప్రజల సహకారాన్ని మెచ్చుకొంటూ ప్రసంగించారు అరికి గానే, అవినీతి దొంగవ్యాపారాలు నిర్మూలనంలో కూడా సహకరించమని ప్రజలను కోరారు. (యు. పి. ఐ)

గుంటూరు బెస్తసంఘ సమావేశం

గుంటూరు, నవంబరు 15 ఈపట్టణ బెస్తసంఘ సభ్యులు ఇటీవల రాయి కోటయ్యగారి అధ్యక్షతను సమావేశమైనారు. పిట్ల వెంకటేశ్వర్లుగారు, ఈపట్టణంలోని ఎర్ర, నల్ల చెఱువులలో చేపలుపట్టే అధికారాన్ని పురపాలకసంఘం బహిరంగ వేలంలో కాకప్రత్యేకంగా బెస్త సంఘంవారికి 2 సంవత్సరాలపాటు ఇచ్చినందున పురపాలకసంఘాధ్యక్షుడు ఉప్పుటూరు వెంకటపున్నారావుగారిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు 30 ఏండ్లుగా ఈ హక్కును పొందియున్న బెస్త సంఘం గత సంవత్సరంలో తుఫానువల్ల చాలా నష్టపడ్డారనీ, ఆ నష్టపరిహారార్థం వీరి పాటకాలాన్ని మరి రెండేండ్లపాటు పురపాలకసంఘం పొడిగించిందనీ వారన్నారు బెస్తకులంవారికి సంఘానుగతమైన ఈవృత్తిలో రక్షణలు పాటించుట ప్రవేశించి, పోటీలను దిగటాన్ని నిరసించారు.

మారం రంగయ్య, గుంజా గోవిందు గార్లు తదితరులు బెస్తసంఘ అభివృద్ధి మార్గాలను గురించి మాట్లాడారు. రాయి కోటయ్యగారు రాష్ట్ర బెస్త మహాజనసంఘ నిర్మాణావశ్యకతను గురించి ప్రసంగించారు

గుంటూరుపురపాలక సంఘసమావేశం

గుంటూరు, నవంబరు 17 ఈ పురపాలకసంఘ అవసర సమావేశము నిన్న ఉప్పుటూరు వెంకటపున్నయ్యగారి అధ్యక్షతను జరిగింది 32 మంది సభ్యులలో 13 మందిమాత్రమే హాజరయ్యారు ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామిరాజాగారు ఈ 26 వ ఇక్కడికి వచ్చినప్పుడు వారికి సన్మానపత్రము సమర్పించుటకు తీర్మానించారు

కొరంటేక ఇంతికుమందు 4 సార్లు జాయిదాపడిన మునిసిపల్ మార్కెటు విషయమును సభ్యుల సమ్మతితో చర్చకు తీసుకున్నారు ఆ సందర్భములో దాదాపడుటకు తీర్మానించారు.

తర్వాత టౌన్‌ప్లానింగు సబ్‌కమిటీ అధ్యక్షపదవికి పుప్పుటూరు వెంకటపున్నయ్యగారు రాజీనామా నిచ్చినందుకు మరొకరిని ఎన్నుకొనుటకు ఆ కమిటి సమావేశం జరిగింది 2గంటలు తీవ్రచర్చ అనంతరం ఎన్నిక జరగకుండానే జాయిదా పడింది ఈ కమిటిలో 6 గురు పురపాలక సంఘసభ్యులు, యిద్దరు పురప్రముఖులు, సభ్యులు వీరిలో చావలి సూర్యనారాయణగారు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

సత్తెనపల్లికి విద్యుచ్ఛక్తి అవశ్యకత

సత్తెనపల్లి, నవంబరు 18 ప్రభుత్వంవారు నర్సరావుపేట ప్రాంతములకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయు సందర్భములో ఈ ప్రాంతములో అధికాహారోత్పత్తికి విశేషముగా భావులుండుట చేతనూ, వ్యాపార పరిశ్రమలకు ప్రజాసమ్మతమగుటవల్లనూ మరియు 20, 000 జనాభాగలిగి తాలూకా కేంద్రమై దినదినాభివృద్ధి చెందుచుండుటచేతనూ, ఆ సరఫరామార్గమును సత్తెనపల్లి గుండా ఏర్పాటుచేయవలెనని ఈ వూరి పంచాయతీబోర్డువారు ఈ మధ్యన తీర్మానించిరి యిట్టిపరిశీలక అవశ్యకతనుగూర్చి అధికారులద్వారా ప్రభుత్వమునకు మహాజర్లు పెట్టినూ, యీ వయోజనకర్ల శాసన సభాసభ్యుడు మేడూరి జాగేశ్వరరావుగారు యిందువిషయమై ప్రభుత్వముతో ప్రతిచిత్తము యేర్పాటుచేయుటకు బాగ్దానము చేసినట్లునూ, తెలియచున్నది. (స్వ వి)

భువనగిరివద్ద దుండగులవధ

పోలీసులతో సాయుధ సంఘర్షణ ఫలితం

హైదరాబాదు నవంబరు 19: భువనగిరి పోలీసుస్టేషన్ హద్దులలో కొండమడుగు గుట్టలవద్ద పోలీసులకు దుండగులకు సాయుధ సంఘర్షణ జరిగినప్పుడు యిద్దరు దుండగులు మృతిచెందారు ఒక రైఫిలు, మందుగుండు సామాను పోలీసులకు చిక్కినవి.

భువనగిరి తాలూకా చెరల గుట్టవద్ద పోలీసులకు దుండగులకు సంఘర్షణ జరిగి ముగ్గురు దుండగులు మరణించడం జరిగింది వీరివద్ద కొన్ని ఆయుధాలు మందుగుండు సామాను పట్టుబడినవి

వరంగల్‌కు కార్మిక శాఖామంత్రిరాక

వరంగల్, నవంబరు 19: సంస్థాన ప్రభుత్వ ఆటవీ, కార్మిక శాఖా మాత్యులు వల్లూరి బసవరాజు గారు, తమ తెలంగాణా పర్యటన సందర్భములో, మతీపచేతంగా యిచటకువచ్చారు కారుపర్వంపేట, ములుగు తాలూకాలలో పర్యటించినారు పట్టణ కాంగ్రెసు కార్యాలయంలోను, ఆజంజాహీ మిల్లు క్లబ్బు హాలులోను ప్రసంగించి కాంగ్రెసు కార్యకర్తలకును, కార్మికులకును, సందేశమిచ్చారు వీరివెంట సంస్థాన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మూడిపాటి రామచంద్రరావుగారు కూడా ఉన్నారు

వార్తాపత్రికలపై పన్నులేదు

హైదరాబాద్ నవంబరు 20 హైదరాబాద్ అమ్మకపన్ను చట్టం (1950) కి వార్తాపత్రికలపై అమ్మకంపన్ను ఏమీ విధించబడదని అధికారరీత్యా నేడు తెలియజేయబడింది.

మీ నల్లచర్మం తెలుపు చేసుకోండి

అమెరికా తదితర యూరోపియన్ దేశము లాప్రపంచప్రసిద్ధమైన ప్రాచీనవిలువగల కాస్మెటిక్స్ మీద ఆధారపడినవే

హార్ట్ క్రీం, వైద్యశాస్త్రం యిదివరకెన్నడు కనిపెట్టని అద్భుతమైన పరిశోధన అది మీ చర్మాన్ని తెలుపుజేసే మందులమువలన కష్టపడి మైత్తదవమును చేకూర్చును మచ్చలు మొటిమలు మొదలైన వాటిని పోగొట్టును ఇది 24 లోపల పనిచేయును మంచి ఫలితమగలదు.

అరిదు పెద్ద సైజు రు. 5/-చిన్న సైజు రు 3/- పోస్టేజి 12 అణాలు అదికం కాబట్టి యింగ్లీషులో వ్రాయాలి.

American Trading Corporation (A P M), Pull Bangash, Delhi

కుష్ఠు * బొల్లి

బాగైనా మేహమచ్చలు, సెగ, పవనవ్యాధులకు, క్యారంటి చికిత్స కొత్తగా కనుగొనబడ

స్త్రీవిద్యా ప్రాముఖ్యత

బూర్గుల రామకృష్ణరావు గారి ప్రసంగం

నల్గొండ వైదికాంధ్ర బాలికా పాఠశాల పునఃప్రారంభం

నల్గొండ, నవంబరు 20 హైద్రాబాద్ విద్యాశాఖామంత్రి బూర్గుల రామకృష్ణరావు గారు నల్గొండ వైదిక ఆంధ్ర బాలికా పాఠశాలకు పునఃప్రారంభోత్సవం జరుపుతూ, ప్రస్తుత ప్రజా ప్రాముఖ్యవ్యవస్థలో స్త్రీవిద్యా ప్రాముఖ్యమును గురించి వివరించారు నూతనంగా వచ్చిన స్వాతంత్ర్యం దృఢపరంతంగా ఉండునట్లు చేయుటకు రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక విద్యా రంగాలలో సర్వతో ముఖాభివృద్ధి అవసరమని అన్నారు. ఈ ప్రారంభోత్సవము సందర్భమున జరిగిన సభకు భారత సంఘ సేవాసభ్య నల్గొండశాఖ అధ్యక్షులు శ్రీ కె. వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు దీనికి హాజరైన వారిలో జిల్లా అధికార్లే గాక మాడపాటి హనుమంతరావు, పండిట్ నరేంద్రజీ, పండిట్ శ్రీరామశర్మ, గోపాలరావు అప్పాంగికార్, బన్సీధార్ విద్యాలంకార్ మున్నగు ప్రముఖులు కూడా ఉన్నారు

రామకృష్ణ రావుగారు తమ ప్రసంగమును కొనసాగిస్తూ, స్త్రీలలోను, బాలికలలోను ప్రస్తుత విద్యా ప్రమాణం చాల తక్కువగా ఉన్నదన్నారు తిరువాన్కూరులో హైద్రాబాద్ సు పోల్చి మాట్లాడుచూతిరువాన్కూరులో58% మంది స్త్రీవిద్యావంతులని అక్కడ 18 కళాశాలలు, 757 సెకండరీ విద్యా పాఠశాలలు ఒక మొదటి తరగతి విశ్వ విద్యాలయము ఉన్నవన్నారు ఇంతాకేసి తిరువాన్కూరు సంస్థానం నల్గొండ జిల్లాకు ఒకటి న్నర రెట్లుకంటే ఎక్కువ లేదు ప్రజలు ప్రతి విషయానికి ప్రభుత్వం వంక చూసే పద్ధతిని రామకృష్ణరావు విరళించారు. ప్రభుత్వానికి వచ్చేడబ్బు పరిమితమైనది ప్రజలు తమకు తామే సహాయం చేసుకొనుటకు ప్రయత్నించాలి అని అన్నారు నల్గొండ జిల్లాలో దౌర్జన్య దుర్మార్గములను గురించి ప్రస్తావించి, శాంతియుత పద్ధతుల ద్వారా ఎంతో సాధించవచ్చునని, ప్రస్తుతం యీ దౌర్జన్య వాదుల బలంబిస్తున్న పద్ధతి నివారి కరమైనదని అన్నారు మాడపాటి హనుమంతరావు గారు ప్రసంగిస్తూ, ప్రజలు సహకరించి నప్పుడే ప్రజామంత్రులు చేసేపని ఫలవంతం కాగలదన్నారు పండిట్ నరేంద్రజీ మాట్లాడుతూ ప్రజలు విద్యావంతులు కాని దేవయోజనఎన్నికల పద్ధతివల్ల ఉపయోగ మేమీ ఉండదని చెప్పి, పాఠశాల నిధికి విరివిగా విరాళాలివ్వవలసిందని విజ్ఞప్తి చేశారు

వైదిక ఆంధ్ర బాలికా పాఠశాల పోలీసు బర్యకు ముందు, కల్లోల పరిస్థితులవల్ల మూసివేయ బడింది ఇప్పుడు తిరిగి ప్రారంభింపబడింది

విరాళాల కొరకు విజ్ఞప్తి చేయగా అప్పటికప్పుడు రు 5000 వసూలైనది

హైద్రాబాద్‌లో కుటీర పరిశ్రమల అభివృద్ధి

ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక తయారుచేసిందని వల్లూరి బసవరాజుగారి ప్రకటన

హైద్రాబాద్, నవంబరు 20 హైద్రాబాద్ కార్మిక శాఖామంత్రి వల్లూరిబసవరాజు గారు నేడు హెమంజిల్ భవనంలో జరిగిన కుటీర పరిశ్రమల సలహా సంఘసభలో ప్రసంగిస్తూ, కుటీరపరిశ్రమల అభివృద్ధికి గాను హైద్రాబాద్ ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక నొకదానిని తయారుచేసిందని చెప్పారు 1951 నుండి ప్రారంభించి 1955 వరకు సంస్థానంలో మొత్తం దాదాపు 1000 ప్రాథమిక చిన్న రకపు కుటీర పరిశ్రమ సంస్థలను నెలకొల్పవలెనని యీప్రణాళిక ఉద్దేశిస్తున్నది వీటిలో దాదాపు 25 వేల మందికి ఉద్యోగం ఉంటుంది ఈసంస్థల నెలకొల్పుటకుగాను వీలుగా సంస్థాపన, కొన్ని ప్రాంతీయ కేంద్రాలుగా విభజించబడుతుంది ప్రతికేంద్రంలోను ఒకశిక్షణ పాఠశాల, వర్క్‌షాపు, గిడ్డంగి ఉంటవి ఈసంస్థలను స్థాపించుటకుగాను అవసరమయ్యే డబ్బును కుటీర చిన్నరకం పరిశ్రమల ఆర్థికసంఘం సమకూరుస్తుంది వీటికి కావలసిన ముడిసరుకులను స్టేటుమార్కెటింగు కిండిపోటు పథకాలు ఏర్పాటు చేస్తుంది

ప్రకటన

కాకినాడ అడిషనల్ సబార్డినేటు జడ్జివారి కోర్టులో

S C 829/50

వాదీ జాకీప్రసాగు మోతీలాల్ ఘరం

ప్రతివాది: వల్లూరి చిన సత్తిరాజు పాండుపేట

ఈ నెంబర్ను వాదికి ప్రతివాది వల్ల కావలసిన కాకా బాకీని గురించి దావా చేసియున్నాడు. అంగుపయిన ఆక్షేపణ లున్నయెడల ది 28 11-50 తేదీ పగలు 11 గంటలకు కోరుకు స్వయముగా గాని న్యాయవాది ద్వారా గాని తెలియపరచుకోవలెను లేనియెడల ప్రతివాది పరోక్షమందు విచారించబడును.

చక్కా సూర్యనారాయణ, బి ఎ, బి యల్

కాకినాడ, 20-11-50 } వాదితరపున అడ్వకేటు.

మధిరలో నెహ్రూ జన్మదినోత్సవము

బసవరాజుగారి ప్రసంగం

వరంగల్, నవంబరు 18 నెహ్రూ జన్మదినోత్సవాన్ని జరిపే నిమిత్తమై మధిరలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో హైద్రాబాద్ కార్మిక మంత్రి వల్లూరి బసవరాజు గారు మాట్లాడుతూ ప్రజలు జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వాన్ని అనుసరిస్తూ ఉండవలసిందని అఖండ భారతి నిర్మాణం కొరకు తమ శాయశక్తులు ప్రయత్నించ వలసిందని విజ్ఞప్తి చేశారు 8 వేల మందికి పైగ సమావేశములో పాల్గొన్నారు

జవహర్ లాల్ నెహ్రూ భారతి ప్రజానీకానికి చేస్తున్న సేవలను గూర్చి ప్రశంసిస్తూ ఆయనకు రాజుగారు శుభాకాంక్షలను తెలిపినారు

బసవరాజుగారు ఖమ్మం వెళుతూ మార్గమధ్యములో రఖ్బారం, కొచర్ల గ్రామాలకు వెళ్లారు ఈ రెండు గ్రామాలలో మాట్లాడుతూ ఆయన గ్రామస్థులను గూర్చి గ్రామాలను స్వయం సమృద్ధముగా చేయుటకు శాంతి యుతముగా పనిచేయ వలయునని చెప్పినారు. స్వాతంత్ర్యం అనగా ఎవరి ఇష్టంవచ్చినట్లు వారు చేయడం గాదన్నారు ఖమ్మంలో రాజుగారు జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవసమావేశంలో పాల్గొన్నారు. (స్వ వి)

సూర్యాపేట

సూర్యాపేట, నవంబరు 16 ఇక్కడ నెహ్రూ 61 వ జన్మదినోత్సవం గొప్పగా జరుగబడింది ఉదయం కేంద్ర ప్రాథమిక విద్యాపాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రభాతఫేరీ కెండా వందనం జరిపారు తరువాత తాలూకా కాంగ్రెసు కార్యదర్శి రాతు శాతేశ్వరరావుగారి అధ్యక్షతన బహిరంగ సభజరిగింది వారు విద్యార్థులను సంబోధిస్తూ ఒకవాటి పామాన్య వ్యక్తి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రపంచానికి ఆదర్శమయుడని పించుకున్నాడు మీలో ఎవరు ఎల్లాంటి బాధ్యు కాగలన్నారో, దేశ భవిష్యత్తు మీపైనే ఆధారపడి వుంది అని అన్నారు తరువాత గవ్వారామరెడ్డి, వెంకటప్పయ్య మున్నగువారు మాట్లాడారు

స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు స్కూలు ఆవరణలో ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన సభ జరిగింది నెహ్రూ జీవితాన్ని గూర్చి ఆయన ఆదర్శ సిద్ధాంతాలను గూర్చి పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడారు

పాయంకాలం తాలూకా కాంగ్రెసు పక్షాన ఏర్పరుపబడిన బహిరంగ సభలో నెహ్రూగారి చరిత్రను గూర్చి జన్మదినోత్సవ ప్రాముఖ్యతను గూర్చి వి భాస్కరరావు, గవ్వా అమృతరెడ్డి, కోదాటి నారాయణరావు, రాతేశ్వరరావు, డా॥ కర్మ గార్లు మాట్లాడారు ఈసభకు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు వి. భాస్కరరావుగారు అధ్యక్షతి వహించారు అధికార్లు పురప్రముఖులు అనేకమంది యిందులో పాల్గొన్నారు. సభాంతంలో సీతారాంరావుగారు కృతజ్ఞతి తెల్పారు (స్వ వి)

నల్గొండ జిల్లాలో దుండగుల నిర్మూలనం

వారంరోజుల్లో 8 మంది అంతం

నికంద్రాబాద్, నవంబరు 20: నల్గొండ జిల్లాలోని ప్రత్యేక పాయుధ పోలీసులు జిల్లా అంతటా దుండగుల నిర్మూలనకు గాను తీవ్రమైన చర్యతీసుకోవటం ప్రారంభించారు నవంబరు 15 తో అంతమగు వారంలోను మొత్తం 8 మంది దుండగులు కాల్చి చంపి వేయ బడినారు వీరిలో ఒక ప్రముఖ నాయకుడు కూడ ఉన్నాడు పోలీసులు యీ వారంరోజుల లోను దుండగుల రహస్య స్థావరాలపై దాడులు జరిపారు ఈ సందర్భంలో దుండగులకు పోలీసులకు పాయుధ సంఘర్షణలు జరిగినవి వీటిలో పైచెప్పిన 8 మంది దుండగులు మరణించారు పోలీసులకు మూడు మజిల్ లోడింగ్ తుపాకులు, ఒక రైఫిలు, రెండు జాటు తుపాకులు, తూటాలు, మంగుగుండు సామాను, వైర్ కట్టర్లను సెట్టు దొరికినవి

నల్గొండ, వరంగల్ జిల్లా ప్రజల కర్తవ్యం

మామిళ్లగూడెంలో వల్లూరి బసవరాజుగారి ఉద్బోధ

సూర్యాపేట, నవంబరు 17 "మీ ప్రాంతంలో, అశాంతిని నిర్మూలించి శాంతి భద్రతల నెలకొల్పుటకు వచ్చిన పోలీసును మీరు ఎంత త్వరగా పంపితే అంత అభివృద్ధి కోరినవారౌతారు. హైద్రాబాద్ ప్రభుత్వము పంస్థానంలో శాంతి భద్రతల పునరుద్ధరణ కొరకై పోలీసు కొరకు ఖర్చుపెట్టెది అయిదుకోట్ల రూపాయిలలోను నల్గొండ, వరంగల్ జిల్లాలకు రెండుకోటు ప్రత్యేకంగా ఖర్చు అవుతున్నవి నల్గొండ వరంగల్ జిల్లాలు మాకు కీడు చేయాలనుకున్నవి ఈ కమ్యూనిస్టు విధ్వంసక విధానాలు అక్కడినుండే పాకివస్తున్నవి అని మీ యిరుగుపొరుగు జిల్లావాసులు అంటున్నారు ఏప్రభుత్వంగాని అరాజకాన్ని రక్షిస్తాన్ని సహించదు ఈ విషయం మీరు తెలుసుకొని సక్రమమార్గంలో వికసత్వంతో పనిచేసినప్పుడే భావిజీవిత సౌఖ్యానికి అవకాశం ఉంది" అని గత పోమవారం నాడు నల్గొండ వరంగల్ పర్యటనలో హైద్రాబాద్ ప్రభుత్వ కార్మికశాఖామంత్రి శ్రీ వి బసవరాజు గారు మామిళ్లగూడెం సభలో ప్రసంగిస్తూ అన్నారు

ఇదేరోజు నాయకులగూడెంలో సూర్యాపేట తాలూకాకు చెందిన ఉద్దుగొండ పట్టణ కాంగ్రెసు సమితి ఏర్పరచిన బహిరంగసభలో మంత్రిగారు యిట్లు ప్రసంగించారు "ఇక్కడి కాంగ్రెసు కార్యకర్తలంతా పరిచితులే, కాంగ్రెసు పోరాట సందర్భంలో వీరంతా త్యాగాలతో, కార్యదీక్షతో పనిచేశారు ఆ త్యాగాన్ని నేడు మరచిపోకున్నారు పోగా ప్రత్యేక స్వార్థాభిలాషతో, అధికారవాంఛతో పవిత్రమైన కాంగ్రెసుకు అపఖ్యాతి తెస్తున్నారు ఈనాడు కమ్యూనిస్టు ఉద్యమం ఇంతగా రెచ్చిపోవటానికి కాంగ్రెసు వాదులు ఆత్మవిమర్శ చేసుకోవాలి కాంగ్రెసు కార్యకర్తలు సమైక్యంగా కార్యరంగంలో పనిచేస్తే ఈ అలజడి ఉండదనే నా విశ్వాసం కాంగ్రెసు చెడ్డదికాదు కార్యకర్తల్లో అభిప్రాయభేదాలుంటే మరచిపోవాలి ఈ సర్దాను, ముకాలు దేశంయొక్క భవిష్యత్తును బాగుచేయడమే కావున అన్నిరంగాల్లో సన్నిహితత్వం ఏర్పరచుకొని కుక్కచిమర్శలకు ఒడిగట్టకుండా, మీ ముందున్న ప్రమాదాన్ని ఎదుర్కొనండి మధ్యతరగతి ప్రజలతో సన్నిహితత్వం ఏర్పరచుకొని వెనుకబడ్డ కూలి హరిజన మొదలగు బీదవారిని చైతన్యవంతులుగా చేయండి అందరకు తిండి, బట్ట, విద్య, వసతి, వృత్తుల కొరకు, ప్రభుత్వంతో సహకరిస్తూ సమైక్యంగా ఆశయసిద్ధికి పాటుపడదాము" అని అన్నారు సూర్యాపేటతాలూకా కాంగ్రెస్ అధ్యక్షుల వందనములతో సభ ముగిసింది సభానంతరం ఖమ్మంమార్గంగా మంత్రిగారు మధిర వెళ్లారు (స్వ వి)

అస్సాం సహాయానికి నల్గొండ ఉద్యోగుల విరాళం

నికంద్రాబాద్, నవంబరు 20 అస్సాం సహాయనిధికి నల్గొండ జిల్లాలోని ఉద్యోగులు తమ వేతనాలలో 1%, విరాళంగా యిచ్చారు సూర్యాపేట తాలూకాలో యీ విరాళాలమొత్తం పదివేలను మించింది అస్సాం బాధితులకొరకు వెయ్యి రూపాయిలు విడువచేసి వస్త్రాలు కూడ సేకరించబడినవి.

బావులకు చెరువులకు ప్రభుత్వ సబ్సిడీ స్కీము

అసెంబ్లీలో ప్రశ్నలు

రెవెన్యూమంత్రి వివరణ

మదరాసు, నవంబర్ 21 రెవెన్యూ మంత్రి శ్రీ పీతారామరెడ్డి, ఆ శాశ్వేశ్వరరావుగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ నేడు అసెంబ్లీలో 1949 50 సంవత్సరములో 24,898 బావులకు, 656 చెర్వులకు సబ్సిడీ ఇచ్చినారనియు, ప్రభుత్వము పదివిమాదగ 1 50,67,550 లు ఖర్చు పెట్టినదనియు, 19098 బావులు కొత్తగత్రవ్వబడినవని తెలిపిరి

ఈ కాలములో సబ్సిడీపొందినవారు నూతుల నిర్మాణము అయినతరువాతి 3 పంటలు ఆహారధాన్యములకే పండించవలెనే షరతులు గలదని మంత్రిగారు తెలిపిరి

శ్రీ శాశ్వేశ్వరరావు ఈ చెర్వులు, నూతుల క్రింద యెన్ని ఎకరములు పారుతయినవి

స పాధారణముగ ఒకసంవత్సరక్రింద ఒక ఎకరము పారుతుంటుంది. దీనినిబట్టి మనూరు 25 వేలయకరములు వుండును

ఈ స్కీమును పాడిగించేనిమిత్తము ఇండియా ప్రభుత్వమువారు సగముఖర్చు భరించెదరు గనుక వారినిఅడుగనిదే చెల్పుటకువీలులేదని మంత్రిగారు ఒకప్రశ్నకు సమాధానమిచ్చిరి

ద్రవిడ ఫెడరేషన్

మదరాసు, నవంబరు 21 విద్యామంత్రి శ్రీ మాధవమీనన్ నేడు అసెంబ్లీలో ద్రవిడ ఫెడరేషన్ యెడల ప్రభుత్వము ప వైఖరిని వివరించుమని ఖండించిరి

ఇటువంటి అపవాదును చేయడానికి ప్రచారము ఇచ్చుట చాలతప్పనిపోడి ఆయన ఒకప్రశ్నకు సమాధానమిచ్చిరి.

జనాబ్ సలాంప్రశ్నకు సమాధానమిచ్చుచూ ప్రభుత్వమువకు ఉత్తరాదివాళ్ళ దుకాణములను పికెటింగుచేయవలెనే ద్రవిడ ఫెడరేషన్‌వారి తీర్మానమునుగురించి తెలుసునని యు, పికెటింగును సాగనిచ్చుట సాగనివ్వకపోవుట అనేప్రశ్న కాదనియు, పికెటింగు చేస్తాము మేవారిచర్య మామూలు వ్యాపారమునకు భంగము కలిగించినగాని, దౌర్జన్యమువకు దారి తీసినప్పుడు గాని ఎప్పుడు ఏ మి చర్య తీసుకొనవలెనో తీసుకొనెదరని విజయువకు పోలీసులు మదరాసు సిటీ పోలీసుయాక్టు కక్షణ (71) క్రింద చర్య తీసుకొనుచున్నారని యు మంత్రిగారు తెలిపిరి

పలాం మంత్రిగారు కేంద్ర మంత్రులతో సంప్రదించుటకు వెళ్లలేదా?

స్పీకరు ఎందుకువెళ్లారో మీకేమి తెలుసు

పలాం ఈవిషయమై సంప్రదించుటకు వెళ్లినట్లు పత్రికలలో చదివినాను

మంత్రి ఈతుంటరి చర్యను గురించి డిల్లీతో సంప్రదింపులు అవసరములేదు. సభ్యుని ఊహా సరియైనదికాదు.

రజాఖాన్ మంత్రులు ప్రతి ఉపన్యాసములలో ఫెడరేషన్‌గురించి మాట్లాడి వారికి ప్రాముఖ్యత ఇచ్చుట లేదా?

సః అందువల్ల కాదు కాని ఇటువంటి ప్రశ్నలు వేయుటవల్ల ప్రాముఖ్యత ఏర్పడవచ్చును

శ్రీ మూర్తి ఫెడరేషన్ వాయకులను పిలిపించి ప్రభుత్వ విధానము ఏమిటో ఒకసారి తెలియజెప్పుట మంచిదికదా?

స అవసరమని ప్రభుత్వము భావించుట లేదు

సలాంః ఈసంస్థపట్లనే గాక ఇతర సంస్థల గురించి పికెటింగ్ సందర్భమున ప్రభుత్వ విధానమేమి?

సః రాజ్యాంగములోని (19) వ మాత్రమే ఇందుకు సా మాధానము

ఇంకో ప్రశ్నకు కారణమేమైనా పికెటింగ్ చేయుట తప్పనని మంత్రిగారు సమాధానమిచ్చిరి

అన్వర్ ద్రవిడ ఫెడరేషన్ అన్న ఏమిటి?

స పలాంను అడిగితే చెప్పగలరు

ప్రభుత్వ శలవులు

శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధాన మిచ్చుచూ సమగ్ర పరిశీలనానంతరము శలవులు నిర్ణయించబడినవని అందువలన శ్రీ టి యస్ సోమనాథరావుగారి విజ్ఞప్తిమీద చర్య ఏమి తీసుకొనలేదని చెప్పిరి

శ్రీ సోమనాథరావు మూడవ శనివారము నకు బదులుగ అమావాస్యనాడు శెలవు ఇవ్వవలెననీ, కొన్నిముస్లింపండిగ శెలవులను కేజుల్ శెలవులుగ మార్చి హిందూ పండగలకు శెలవు దినములను హెచ్చించవలెనని సూచించిరి

శ్రీ రాఘవయ్య ఒక్కొక్కప్పుడు పండుగ దినము తిమిసులకు తెలుసువారికి వేరు వేరుగ వచ్చినప్పుడు తికుసుకు శెలవు ఇచ్చుట జరుగుచున్నదికదా?

స మదరాసులోని శుంకాంగము పట్టి నిర్ణయించెదరు ఒక్కొక్కప్పుడు అట్లు సంభవించవచ్చును

కరంట్ ఏ జిల్లాలో లేవన్ని శెలవులు వున్నాయి తగ్గించి ప్రయత్నించెదరా?

సః ఉన్నదేశెలుగాన ఉద్యోగులకు రెండు శెలవులు అవసరం

సకేశన్: మొత్తము శెలవులు ఎన్నో తెలిపెదరా?

స కేశ ప్రశ్న కేశవ తెలిపెదము

విజయవాడ శ్మశానము

రెవిన్యూ మంత్రి శ్రీ పీతారామరెడ్డిగారు నేడు అసెంబ్లీలో విజయవాడ శ్మశానములో ఆక్రమించుకొన్నవారిని తొలగించెదరని శ్రీ శాశ్వేశ్వరరావుగారికి తెలిపిరి

దళారీ ఉపాధ్యాయుల విజ్ఞప్తి

ఉ. దళారీ ఉపాధ్యాయుల సంఘము ఉద్యోగముల స్థిరత్వము, జీతముల పెంపకము గురించి విజ్ఞప్తి చేసుకున్నదనీ వారి కోర్కెలను ప్రభుత్వమువారు పరిశీలించుచున్నారని విద్యా మంత్రి నేడు అసెంబ్లీలో శ్రీ యస్ వాసప్పకు తెలిపిరి

ఆహారవార్తల ప్రచురణ

మదరాసు, నవంబర్ 21: ఆహారమంత్రి ఇవ్వాళ అసెంబ్లీలో శ్రీ వి ఎస్ మూర్తి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ కొన్నిపత్రికలు గోరంతలు కొండంతలుచేసి వార్తలు ప్రకటించినందువలనూ, దరిమిలా విచారణవల్ల అనియథార్థములౌనని తేలినందువలనూ అనవసరముగ భీతావహములకలిగించబడ్డని పత్రికలవారిని కోరితిమనియు, ఇతరములరహస్యముగమక పెలడింప వీలులేదనియు తెలిపిరి

శ్రీ మూర్తి ఏ పత్రికలు భీతావహంకలించే వార్తలుప్రకటించినవి తెలపగలరా? గి

స చాల పత్రికలుప్రకటించినవి.

శ్రీ మూర్తి: అట్టివార్తలు ప్రకటించిన వానికేపంపక అన్నిపత్రికలకు ఎందుకుసోటీసు పంపిరి?

స ప్రభుత్వమువారి అభిప్రాయము అందరికి తెలిసేందుకు

హమీద్ ఖాన్: ఇటువంటి సర్క్యులర్ జారీచేయుట పత్రికలస్వేచ్ఛను అణచివేయుట కాదా?

సః అణచివేయుట ఏమిలేదు భీతావహం కలిగించేవార్తలు ప్రకటించవద్దని కోరినాము

శ్రీ వకేశన్ మంత్రిగారివిజ్ఞప్తి ఎంత వరకుపనిచేసినది తెలిపెదరా?

సః వార్తాప్రచురణలో పత్రికలలో కొంతమంచి మార్పుగలిగిందని అనుకుంటున్నాము

శ్రీ శాశ్వేశ్వరరావు. ఉద్యోగులు ప్రజల కష్టములను మరుగుపరచి అంతా బాగావున్నదనెదరు ఈస్థితిలో ప్రభుత్వము ఇటువంటి సర్క్యులరు జారీచేయుట సబబా?

సమాధానంలేదు

ముజీద్ ప్రభుత్వము ఖండించిన అనేక వార్తలను పత్రికలు మరల ఖండించు చూ వార్తలు ప్రకటించవలెనా?

స నాకు తెలియదు

అనుబంధ ప్రశ్నలకు జవాబుగ వాస్తవమైన వార్తలను ప్రకటించుట ప్రభుత్వమునకు ఆక్షేపణ ఏమీలేదనిరి

శ్రీ మూర్తి: ఇదివాస్తవము, కాదు అని నిర్ణయించేది ఎవరు?

స ఈ ప్రశ్న ఉద్దేశ్యం నాకు బోధపడకుండా యున్నది

శ్రీ మూర్తి వార్తల రజువుతీసి చర్య తీసుకొనెదరా లేక అధికార్లు రిపోర్టుల మీద ఆధారపడెదరా?

సః సరియైన వార్త అయితే ప్రభుత్వము తగు చర్యతీసుకొనుటకు ప్రయత్నించ గలదు

రాయలసీమనుండి జొన్నల ఎగుమతి

మదరాసు, నవంబరు 21 ఆహారమంత్రి నేడు అసెంబ్లీలో 1949 50 సంవత్సరములో రాయలసీమనుండి జొన్నల ఎగుమతి, విద్యుత్తు దిగుమతుల గురించి వివరములు తెలిపిరి

శ్రీ నాగప్ప ప్రశ్నకు సమాధానమిచ్చుచూ 1949 50 లో రాయలసీమనుండి ఇరతి కొరకు జిల్లాలకు అనంతపురంనుండి 8 969 బళ్లారినుండి 6,423, చిత్తూరునుండి 2,155, కడపనుండి 4,899 కర్నూలునుండి 12 938 మొత్తము 30,384 టన్నుల జొన్నలు ఎగుమతి అయినవనియు 1949 50 లో సెప్టెంబరు 18 వరకు (1949 నవంబరు దరిమిలా) రాయలసీమ జిల్లాలు అనంతపురంనుండి 8,809, చిత్తూరు 4 478 కడప 2,086 కర్నూలుకు 5,128 మొత్తము 25850 టన్నుల బియ్యము దిగుమతి అయినవనియు మంత్రిగారు తెలిపిరి

ఆహారశాఖ క్రింద వ్యయం

ఆహారమంత్రి నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చుచూ 1948 49 లో ఆహార శాఖ క్రింద మొత్తము రు 8,54,67 859 లు ఖర్చు అయినదనియు, ఇందులో పబ్బంది మీద రు 77,78,062, ఇతరములకు రు 2,76 94 797 లు ఖర్చు అయిందని తెలిపిరి

శ్రీ పెదరత్నం వసూలు చేయుచున్న సర్ ఛార్జి ఈశాఖ ఖర్చులకు సరిపోతున్నదా? లేక లోటుగా వున్నదా?

స నోటీసు.

మజీద్: ఈ శాఖను శాశ్వత మెందుకు చేయరాదు

స ఆహార కష్టము లున్నంత కాలము ఈ శాఖ వుంటుంది

రేషన్ ప్రమాణం

ఆహార మంత్రి నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చుచూ బట్టరీ శాఖ రేషన్ అమలులో వున్న ప్రాంతములోని జనమునకు తలసరి రోజుకు 8 ఔన్సుల బియ్యము చొప్పున లెఖ్ఖలుటి 1950 సంవత్సరమునకు పప్లయి చేయవలెనని ఇండియా ప్రభుత్వమును కోరినామని తెలిపిరి

తాయిలండు బియ్యం

లాంఛాఖాన సీమగలో తాయిలాండు బియ్యం 2958 టన్నులు వచ్చినవి ఇందు 1700 టన్నులుమదరాసులో పంచి మిగిలినవి కలకత్తాపోవును.

"డిసెంబరులో కాంగ్రెసు ఎన్నికలు జరిపించండి"

కాంగ్రెసు అధ్యక్షునికి శాసనసభ్యుల విజ్ఞప్తి

చెన్నపట్నం, నవంబరు 21: ఇంకా శాసనసభ కొంతకాలం జరుగవలసియున్నదనియు, ప్రకాశంగారి తీర్మానము చర్చ జరగవలసియున్నదనియు, అంగబలగా తు విధిగా సభలో ఉండవలెననియు డిసెంబరులో ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికలు జరిపించవలెననియు, ఈలోపల ఎన్నికలు ఏర్పాటుచేయవలదనియు కొందరు శాసనసభ్యులు ఢిల్లీ కాంగ్రెసు అధ్యక్షునికి నేడు తంతివార్త నిచ్చిరి ఢిల్లీలోఉన్న పార్లమెంటులోని ఆంధ్ర సభ్యులు కొండ వెంకటప్పయ్య కాంగ్రెస్ అధ్యక్షులైన టాండన్ గారిని దర్శించి ఇదే విధముగా అర్థించినారట. ఆంధ్ర కాంగ్రెసు సర్వాధికారి పాటిలగారు రేపు ఢిల్లీకి రానున్నారనియు, వారికి వీలైనట్లు చేయగలరనియు, వారు ఒప్పుకున్నచో అభ్యంతరం లేదుగాని సర్వత్రమే ఎన్నికలు జరగవలసి ఉన్నదనియు, 10 రోజుల బాయికాటువల్ల మునిగి పోయేది ఉండదనియు కాంగ్రెసు అధ్యక్షులు రాయ శాఖ వర్గమునకు తెలిపినారట

డిసెంబరు రెండోవారంలో ఎన్నికలు జరిపించవలెనని పాటిల్ గారిని ఒక వర్గం వారు కోరనున్నారు.

ఇనుము సరకుల వ్యాపారస్తుల సభ

మదరాసు, నవంబరు 19 శ్రీకాకుళం వాడయగారు, చిన్నయ్యశెట్టి ఇనుము సరకుల వ్యాపారస్తుల సభకు అధ్యక్షత వహించి, మన దేశంలో ఇనుము ఉక్కుమాత్రమే కాక, ఆహారధాన్యాలు మున్నగు అవసరవస్తువులు కూడ కొరగని నున్నవనియు, అందుచే నిస్సహాయులైనదనియు, దేశంలో విశేషంగా ముడిపదార్థాలు ఖనిజసంపద, కార్మికులు గలరు కాని, వాటిని త్రవ్వితీసి వస్తువులలో తయారుచేయుటకు యంత్రసామగ్రికై విదేశాలపై ఆధారపడవలసియున్నదనిరి విదేశాలు యిపుడు ఆయుధోత్పత్తిలో నిమగ్నమయి మన నిర్మాణ కార్యక్రమానికి అవసరమగు యంత్రసామగ్రి సంపలేకున్నవి కనుక ఉన్నవరకు సర్దుకొని వాడుటకు, వీలగు సంతవరకు ఉత్పత్తియు కుక్కవ చేయుటకు ప్రభుత్వం ఎంతయో కృషి చేయుచున్నది అందుకు ప్రజలుకూడ తోడ్పడవలెనిరి వల్లబజారు తొలగించుట ఎట్లో తెలియకున్నది ప్రజలు ఎక్కువధర యిచ్చి కొనుమండబట్టే వల్లబజారు పెరుగుచున్నది కనుక ప్రజలే సంఘర్షణమునరసి యిదిలేకుండా చేయాలి. ఉత్తరాదివారు దక్షిణాదివారను ద్వేషాలు పెట్టుకోరాదు అంతా భారతీయులు మనే భావించి వికసత్వంతో పనిచేయాలి" అని హెచ్చరించిరి

ఎం శివజ్ఞాన గ్రామణిగారు జాతీయ పతాకోత్సవం జరిపిరి కె పెరుమాళు ఉడయారు, ఎ ఎస్ రామలింగంగార్లు స్వాగతోపన్యాసము లొసంగిరి

ఇనుము ఉక్కు సప్లయి తగినంతచేయుటకు కంట్రోలు కొనసాగించాలనియు, వ్యవసాయ పనిముట్లకు ఇనుము కోటాయందు కేటాయింపు, యితర వస్తువులకు మురల్చాలనియు, తంతు డ్లు లో పనియినవి గా ఎంబడిన ఇనుము వైర్లు కోటాలో చేర్చక అదనంగా సప్లయి చేయాలనియు కోరుచు సభలో తీర్మానించబడెను ఢిల్లీ ప్రభుత్వం వద్దకు రాయబారం పంపుట కొరకు సంఘం, 15 గురు సభ్యులతో కొక కార్యవర్గం ఎన్నుకొనబడెను.

తమిళ కాంగ్రెసులో ప్రతిపక్షం

ఓమందూరురెడ్డిగారి సన్నాహములు

చెన్నపట్నం నవంబరు 21 తమిళ కాంగ్రెసులో కామరాజనాడార్ గారించిన నియంతృత్వ దర్యలనరించి చర్చించుటకు 9 వ తేదీన మద్రాసులో ఓమందూరి రామస్వామి రెడ్డిగారు తమిళరాష్ట్రమందలి కాంగ్రెసువాదుల సమావేశము ఏర్పాటు చేసినారు వీరు కాంగ్రెసులోనే ఉండి అధికారకాంగ్రెసువారి అక్రమత్వములను ఎదుర్కొనుటకు బలమైన ప్రతిపక్షమును స్థాపించుటకు యత్నములు చేయుచున్నారు శ్రీ అనిబాశెట్టిగంగుసుగారు వీరికి తోడ్పడుచున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 22

బంగారు - పండి కేటి మధ్యాహ్నం 1 గంటకు పవరము 1-8 ఎడ్వర్డుబొమ్మ పేల్చు టాప్సుతో పవరు రు 75 12-0 పెట్లాబంగారు తులం 109 14 0 మూపబంగారు 108 4 0 పసుపండి తులం 100 8 (రెడి) 182 8-0 పండి తులం 1-8 1-14-0.

వేరుసెనగ (581 కొ 1-8 ఎక్సు కోపాగిడెంసులు (మెసీస్ - పేల్చుటాప్సుతో పవరు) కొత్తది రు 188, 190

వేరుసెనగనూనె ఎక్సు పెల్లర్ (ఎనిలేజ) విలో 8% ఫ్రీ యఫ్ ఎ రు 412-0-0

నవంబరు రు 402 0-0

డిసెంబరు రు 391-0-0

జనవరి రు 385-0-0

జనవరి ఫిబ్రవరి రు 385-0 0

పొగాకునూనె (37½ పౌనుల డబ్బా)

ఎకటికి క్యాలన్ రు 41-0 9 41-4-9

పంచదార

"అయాం" (2 అందరు) రు 93-2-6

"పెల్లిటుప్పము" (2అందరు) 89-9-0

"మజ్ హారియా" ,, రు 92 0-11

కాలానుకూలమైన దుస్తులు

క్రొత్త సరసమైన స్టాకులు ధరలు

డౌన్ మిల్లుల బనియనులు

టోకు, చిల్లర

మధుర సింహం హార్డ్

స్వెటర్లు,

ఫుల్ వోవర్లు,

ఇన్‌టర్‌లాక్ షర్టులు,

బనియనులు.

మేలైన పూలు

స్వెటర్లు,

మఫ్‌లర్లు,

ఫుల్ వోవర్లు,

కోట్లు,

జెర్సీలు,

బ్లాంకెట్లు,

శాలువలు,

సాక్సు,

స్టాకింగులు,

మంకీ కాపులు,

పురుషులకు, స్త్రీలకు

పిల్లలకు.

నూలు మఫ్‌ల

క్రీడారంగం

ఇంటర్ యూనివర్సిటీ క్రికెటు

హైద్రాబాదులో ఆటల కార్యక్రమం

హైద్రాబాద్, నవంబరు 22 ఇక్కడ జరుగనున్న ఇంటర్ యూనివర్సిటీ (దక్షిణ ప్రాంత) క్రికెటు టూర్నమెంటు ఆటల కార్యక్రమం జూన్ కంటె విధంగా ప్రకటింపబడింది.

మొదటి పరుగులో డిసెంబరు 26 నుండి 28 వరకు మద్రాసు ఆంధ్రాలు ఆడుతాయి మైసూరు, బరోడాలకు ఒక ఆటజరుగుతుంది రెండవ పరుగులో డిసెంబరు 26 నుండి 28 వరకు బొంబాయి, అన్నామలై (కై)తో ఆడుతుంది. డిసెంబరు 30 నుండి జనవరి 1 వరకు ఉస్మానియా, నాగపూర్ (కై)తో ఆడుతుంది. మైసూరు, బరోడా ఆటలలో గెలిచిన వానితో తిరువాన్కూరు డిసెంబరు 30 నుండి జనవరి 1 వరకు ఆడుతుంది. ఆ తేదీ లలోనే సికింద్రాబాద్ జట్టు, మద్రాసు ఆంధ్రా ఆటలు పొందిన వానితో ఆడుతుందని కొనింత బడుతున్నది.

జనవరి 3 నుండి సెమీఫైనల్ ఆటలు జరుగుతాయి. దక్షిణప్రాంత ఫైనల్ పశ్చిమబెంగాలో జనవరి 7 నుండి జరుగుతుంది. ఇంటర్ జోన్ ఫైనల్ హైద్రాబాద్‌లోనే పశ్చిమబెంగాలో జనవరి 12 నుండి జరుగుతుంది. (స్వ వి)

డన్‌కన్ కప్ క్రికెటు

కాలేజి జట్టు

మదరాసు, నవంబరు 22: డన్‌కన్ కప్ క్రికెటు టూర్నమెంటు సెమీఫైనల్సులో నిన్న మద్రాసు లా కాలేజిజట్టు, లయోలా కాలేజిజట్టును ఓడించింది. పోరాట ఆటలో ప్రెసిడెన్సీ కాలేజిజట్టు, తన్ను యప్ప కాలేజిజట్టును ఓడించింది

స్కోరు వివరాలు:

లయోలా మొదటి ఇన్నింగ్సు 166, రెండవ ఇన్నింగ్సు 8 వికెట్లకు 100 డిక్లేర్ (కాశీ మొదటి ఇన్నింగ్సు 178 (ఎం. జి భాస్కరారాయణ 40 ఎస్ జయరామన్ 35 ఆర్ శాస్త్రి 22 పరుగులకు 5 వికెట్లు, ఎ జి కృపాలుసింగ్ 54 పరుగులకు 4 వికెట్లు తీసుకొన్నారు) రెండవ ఇన్నింగ్సు 5 వికెట్లకు 97 (భాస్కరారాయణ 41 అవుటు కాలేదు ఎ పార్థసారథి 30. ఆర్ శాస్త్రి 18 పరుగులకు 2 వికెట్లు శంకరన్ 26 పరుగులకు 2 వికెట్లు తీసుకొన్నారు.)

ప్రెసిడెన్సీ జట్టు 294

పన్నయప్పజట్టు 189 (ఎన్ దొరైస్వామి 28. కె. ఆర్ భూపతి 36 కె ఎస్ వరదరాజన్ 50 టి అప్పుకుట్టి రావు 31 పరుగులకు 4 వికెట్లు, పి ఆర్ శ్రీధర్ 57 పరుగులకు 2 వికెట్లు తీసుకొన్నారు)

బొంబాయిలో క్రికెటుఆట

బొంబాయి, నవంబరు 21 బొంబాయి క్రికెటు సంఘంజట్టుపక్క కామన్వెల్తుజట్టుకు నేడు ఇక్కడ ప్రారంభమైన క్రికెటు ఆటలో కామన్వెల్తుజట్టు మొదట బాటింగు చేయుట మొదలించి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి 6 వికెట్లకు 296 పరుగులు చేసింది వీమ్సు 26, కోలో 81, ఇకోర్ 55 హూలెండ్ 37 పరుగులుచేసి అవుటు అయ్యారు పాల్టన్ 88పరుగులతో యీరోజు ఆడుతున్నాడు ఫడ్కార్ 55 పరుగులకు 4 వికెట్లు, రామచంద్ 72 పరుగులకు 3 వికెట్లు గుప్తె 88 పరుగులకు ఒక వికెట్టు తీసుకొన్నారు

ఇంటర్ కాలేజి టెన్నిస్‌టూర్నమెంటు

మద్రాసు, నవంబరు 22 మద్రాసు కాలేజి ఏథిలెటిక్ అసోసియేషన్‌వారు నడుపుతున్న ఇంటర్ కాలేజి టెన్నిస్ టూర్నమెంటు ఆటలు నిన్న ప్రారంభమైనవి ఇందులో 12 కాలేజీలు పోటీచేస్తున్నవి నిన్న జరిగిన ఆటలఫలితాలిట్లున్నవి -

కాలనుందరం (అయోలా), రాఘవరావు (పన్నయప్ప) పి పార్థసారథి (ఇంజనీరింగ్ ఏ,) తమ్ముళ్ళు ఎం పరశి (స్టాన్లీ 'బి') ని, సోమయ్య (లయోలా ఎ) కామన్ (పచ్చయప్ప 'బి') ని, ఎం ఎ. ఎం రామస్వామి (వివేకానంద) కె జి రాధాకృష్ణ (ఇంజనీరింగ్ 'బి' ని ఓడించారు.

మద్రాసు బాస్కెట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, నవంబరు 22 ఎ గ్యూర్ ఫండ్సు యూనియన్ క్లబ్బువారు నడుపుతున్న బాస్కెట్‌బాల్ టూర్నమెంటులో పాల్గొనుటకు 18 జట్టులు వచ్చినవి ఈఆటలు రేపు గురువారంనాడు ప్రారంభమవుతవి.

ఇంటర్ డివిజనల్ స్త్రీల ఆటల పోటీలు

మద్రాసు, నవంబరు 22 మద్రాసు యూనివర్సిటీవారు మొట్టమొదటే సారిగా స్త్రీలకు ఇంటర్ డివిజనల్ ఆటలపోటీలు నిర్వహిస్తున్నారు ఈ ఆటలలో, బాడ్మింటన్, నెట్‌బాల్, టెన్నిస్, టెన్నికాయిట్ ఉన్నవి మద్రాసురాష్ట్రం మూడుప్రాంతాలుగా విభజించబడింది ఒకటి మద్రాసు నగరం, దక్షిణప్రాంతం, పశ్చిమప్రాంతం దక్షిణప్రాంతంలో తిరుచి, మధురై, తిరునల్వేలి, యితర దక్షిణజిల్లాలు పశ్చిమప్రాంతంలో పాలఘాట్ కోయంబత్తూర్ యితర జిల్లాలున్నవి ఈపోటీలు 1951 జనవరి చివరిశారంలో మద్రాసులో జరుగుతవి

గ్రామ సౌభాగ్య సాధనలో పంచాయతీల బాధ్యత

చిత్తూరుజిల్లా మహాసభలో చంద్రమౌళిగారి ఉద్బోధ.

ఎగిక్యూటివ్ ఆఫీసర్లస్థానే మేనేజర్లుఏర్పడాలనితీర్తానం

తిరుత్తని, నవంబరు 20 చిత్తూరు జిల్లా పంచాయతీల మహాసభ ఆర్ నాదమునిరెడ్డి (ఎం ఎల్ ఏ) గారి అధ్యక్షతన నిన్న నిక్కడ జరిగినది జిల్లా అన్ని ప్రాంతములనుండి దాదాపు 400 మంది ప్రతినిధులు వచ్చిరి జిల్లాబోర్డు ప్రెసిడెంటు ఎన్ పి చెంగల్రాయ నాయుడు, జిల్లాకలెక్టరు, జిల్లా పంచాయతీ ఆఫీసరు హెల్తు ఆఫీసరు జిల్లా బోర్డుసభ్యులు ప్రముఖులైతులు న్యాయవాదులు అనేకులు వచ్చిరి

హైస్కూలు బాలికల "జనగణమన" గీతముతో సభ ప్రారంభమయ్యెను

పాలితులెల్లరు తమతమ విధులను స్వతంత్రముగా నిర్వర్తించి, తాము గూడ నిర్వహణ భారమును తలదాల్చినవారై యే ప్రభుత్వమువకు తోడ్పడుచుందురో అదియే కార్యక్షేమము, సిద్ధమును అనేయనుటకు ప్రభుత్వమనిరి. భారతదేశము వంటి అతివిశాలమగు దేశమునకు బలమగు ప్రభుత్వము కావలెనన్న ప్రజాదృష్టిని, అదనాభిమతములను కేంద్రీకరింప జేయుటయు, ప్రభుత్వ సంస్థలను సాధ్యమైనంతవరకు వికేంద్రీకరించుటయు అవసరము

ఒక కాసవను తమంతతాను ఏపనిని సాధింపజాలదు అ కార్యోద్దేశముల సాధించుటకును, సఫల మొనర్చుటకును ప్రజల ఉత్సాహాన్ని కావలెను. ఈ ఉత్సాహాన్ని పురికొల్పుటకును పెంపొందించుటకును పంచాయతీ పరిపాలక సంఘములు స్థాపించుట అవసరము అనిరి

ప్రారంభోపన్యాసం

స్థానిక సంస్థలమంత్రి కల్లూరు చంద్రమౌళి గారు సభనుప్రారంభించుచు ప్రాచీన భారతదేశ గ్రామవాటికల సౌభాగ్యములు ఈనాటి భారతదేశ గ్రామసీమల దౌర్భాగ్య పరిస్థితులు వివరించిరి గ్రామములలో నేడు అలముకొనియున్న నిరక్షరాస్యతి, అనైక్యమత్యము, అజ్ఞానాంధకార యుతమైన పూర్వపరత్వములను నిరసించిరి గాంధిమహాత్ముని గ్రామస్వరాజ్య సిద్ధాంతములు వివరించి గ్రామస్వరాజ్యమును నెలకొల్పుటకు పిలుపునిచ్చితిమనుచు, మూతన పంచాయతీచట్టము 1951 ఇంపత్సరము ఏప్రిలు నెలలో తప్పక అమలుకు రాగలదతిరి ప్రజలందరు సహకారమును జూపి గ్రామస్వరాజ్యమును రామరాజ్యముగా గాంధిరాజ్యముగా చేయవలెనని కోరిరి

అధ్యక్షోపన్యాసము

సభాధ్యక్షులు పి పి ఎం చి నాదమునిరెడ్డి గారు తమ ఉపన్యాసములో ఈస్టిండియా కంపెనీ పరిపాలనలో మన పంచాయతీలు ఏ విధంగా అంతరించినదీ, తిరిగి క్రమక్రమముగా తిరిగి ఎట్లా రూపొందినదీ వివరించిరి చంద్రమౌళి గారు తయారు చేసిన కొత్త పంచాయతీబిల్లులోని అంశములను లక్ష్యములను నిరసించిరి

మునకు అధికారము లెన్నియైనను సంక్రమింపవచ్చును అయినను అట్టి అధికారములను స్వప్రయోజనముల కొరకు గాక ప్రజాసముదాయముయొక్క భాగ్యోదయమునకొరకు వినియోగించు సద్భావమును మనమలవరచుకొనవలయును

ఈనాడు గ్రామముల పరిస్థితులేమియు బాగుగాలేవు ప్రజలకందరకు తిండి కట్టుటకు బట్ట, సుఖముగా జీవించుటకు నివాసములులేవు తరముల తరబడిగా మన ఆరోగ్యముగూడ క్షీణించుచు వచ్చినది మంచి త్రాగునీటి వసతులు పరిశుభ్రతలేనందున పాల్కాలిక వ్యాధులు ఏటేట అనేకులను బలిగొనుచున్నవి మురుగునీటి పారుదలకు పరిశుభ్రమార్గములు లేనందున దోమలు సర్వత్రా మితిమీరిపోయి మలేరియా బోసి మున్నగు రోగముల వ్యాప్తికి కారణమగుచున్నది ప్రసూతి మందిరములు లేనందునను, శిక్షణముపొందిన మంత్రసానుల సహాయము లభింపనందునను పలెలలోని స్త్రీ లెందరో అకాల మరణముల పాలబడుచున్నారు శిశు మరణముల సంఖ్య మన దేశములో మన్నంతి మరే దేశములోను లేదు శుద్ధరోగసంఖ్య జానాటికి పెరిగిపోవుచున్నది గ్రామములలో కావలసినన్ని పాఠశాలలు లేవు. వయోజనులు చదువు కొనుట కవసరమైన గ్రంథాలయములు లేవు పత్రికమందిరము రేడియోలంటివిగూడ లేవు గ్రామాభ్యుదయమునకై యింతవరకు జరిగిన పని చాలతక్కువ. ఈ గ్రామ దట్టము మను ఆధారముగాగొని మనము మన గ్రామ పరిస్థితులను చక్కబరచుకొనవలసియున్నది

ప్రస్తుతము గ్రామములలో ప్రజ్వరిల్లుచున్న శత్రులనుండి విముక్తులమై అందరము ఏకోన్ముఖులమై పనిచేయుదుమేని అచిరకాలమునకే గ్రామ సౌభాగ్యమునకు చక్కని మార్గము తీసుకొని రాగలుగుదుము ఇందులకవసరములగు కార్యవిధానమును యీ సభవారు నిర్ణయింతురని ఆశించుచున్నాను అనిరి

తీర్మానాలు

ఆ తరువాత గ్రామపంచాయతుల ఉద్యోగులకు నిరంతరము పొడుపడి నేవకే నివాళివేసు దివ్యన్న పంతులుగారి మరణము పట్ల చింతించుచు, సానుభూతి తీర్మానము చేసిరి

1950 సంవత్సరపు నూతన పంచాయతీ చట్టమును తయారు చేసిన స్థానిక సంస్థల మంత్రి కల్లూరు చంద్రమౌళిగారిని అభినందించుచును, ప్రొటెక్టెడ్ వాటరుస్కీమును, డ్రెయినేజిస్కీమును అన్ని పంచాయతీలలో విధిగా ఏర్పాటు చేయవలెనని, పంచాయతీ బోర్డులకు ఎగ్జిక్యూటివు ఆఫీసరులను తీసివేసి మేనేజరుల నేర్పరచి వారు పంచాయతీ అధ్యక్షులకు కోడియందు లాగు చేయవలెనని కోరుచూ తీర్మానించిరి

పంచాయతీల లైబరీలకు రీడింగు రూములకు తెప్పించెడి గ్రంథములు, పత్రికలు వగైరాలకు లోకల్ బోర్డుల డెప్యుటేషన్సు పెట్టల ఉత్తరవులు కావలెనెడి నిబంధన తీసివేయాలనీ, తరిఫీయతు పొందిన మంత్రి పాఠములలో గ్రూపింగు పద్ధతిని ప్రవేశపెట్టి గృహములను స్థాపించుకొని నిర్ణీత విచక్షణ పద్ధతులలో కాంతిడబ్బు వసూలు చేసి పొగిచుటకు ఏర్పాటు చేయవలెనని కోరిరి పంచాయతీబోర్డు పాఠశాలల ఉపాధ్యాయుల వేతనముల గ్రేడులు, అలవెన్సులు, ఇంక్రిమెంటులు జిల్లా బోర్డు ఉపాధ్యాయులకు వలె ఏర్పాటు చేయవలెనని మదరాసు- ఆంధ్రయూనివర్సిటీలకు స్థానిక సంస్థలు జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలకువలె పంచాయతీబోర్డులకును ప్రాతినిధ్యపు హక్కు కలిగించవలెనని, ఇండియన్ స్టేటుకాన్సిటిటుషన్ అన్ని పంచాయతులకుగూడ ఓటింగు హక్కును కల్పించవలెనియూ, జిల్లాపంచాయతీ ఆఫీసరులను గజటెడ్ ఆఫీసరులుగ గుర్తించి డెప్యుటేషన్ పంచాయతి ఆఫీసరులు మున్నగువారికి గూడ జీతములు హెచ్చింపజేయవలెనని కూడ తీర్మానించిరి

జిల్లా పంచాయతీల సంఘము నొకదానిని స్థాపించి పలుగుబడి గలవారుతో కార్యవర్గము నెన్నుకొనిరి

సభలో ఎన్ పి చెంగల్రాయనాయుడు, కె వరదసింహరాజా మున్నగు వారు పేకలు ఉపన్యసించిరి తిరుపతి వేలూరు సుబ్బానాయుడుగారి వందనములతో సభ ముగిసినది.

ఈ కార్యక్రమానంతరం తిరుత్తని పంచాయతీబోర్డు అధ్యక్షుడు డి మునిరత్నం నాయుడుగారు సభా ప్రతినిధులు మున్నగు వారందరకు ఉపాహారమిందు చేసిరి.

మునిస్వామి నాయుడు పార్కుప్రారంభోత్సవం

ఈ వూరి పంచాయతీబోర్డువారు బాలిని మునిస్వామినాయుడుగారి పేర నిర్మించిన పార్కుకు పరిశ్రమల మంత్రి పి పెరుమాళ్ స్వామిరెడ్డిగారు నిన్న ప్రారంభోత్సవం జరిపిరి ఆ సందర్భపు ఆ సభలో పంచాయతీ అధ్యక్షుడు డి మునిరత్నంనాయుడుగారు పార్కునిర్మాణ చరిత్రను, పార్కులో ప్రతిష్ఠించిన గాంధీమహాత్ముని శిలాప్రతిమ, గడియార సంభ్రుగిల రేడియోధ్వనులను గూర్చి వివరించిరి పెరుమాళ్ స్వామిరెడ్డిగారు మునిస్వామినాయుడుగారి ప్రజాసేవను ఉగ్గడించి వారిపేర పార్కు ఏర్పాటుచేసినందుకు పంచాయతీబోర్డును ప్రశంసించిరి

తరువాత గాంధిమహాత్ముని శిలావిగ్రహమును చిత్తూరుజిలాకలెక్టరు సి రామచంద్రన్ గారు ఆవిష్కరించిరి గడియార స్తంభము రేడియో మందిరములకు లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరు టి ప్రభాకరరావు నాయుడుగారు ప్రారంభోత్సవము చేసిరి

ఉపాధ్యాయుల విజ్ఞప్తి

లోకల్ బోర్డు ఇన్‌స్పెక్టరుగారికి చిత్తూరు జిల్లా పంచాయతీ, పాఠశాలల ఉపాధ్యాయులు సుమారు 80 మంది తమకష్టనిష్ఠూరములను వివరించుచు, అన్నివిధములా జిల్లాబోర్డు ఉపాధ్యాయుల సర్వీసులకై తమ్ముగూడా పరిగణింపవలెనని ఒక విజ్ఞప్తి సమర్పించుకొనిరి

టాగూరు గ్రంథ సేకరణ

ప్రచురణకర్తలకు మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారి విజ్ఞప్తి

చెన్నపట్నం, నవంబరు 21 మదరాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ బి గోపాలరెడ్డిగారు యీ క్రిందివిధముగా విన్నవించుచున్నారు

పశ్చిమ బెంగాలువంగు శాంతినికేతనం విశ్వభారతి లోగల రవీంద్ర భవనంవారు గురుదేవు రవీంద్రుని గ్రంథములు రచనలు ప్రపంచములో పలుభాషలందు వెలువడిన వాటిని ఆయనసూర్తి గల బాహ్యయమును సర్వము సేకరించుటకు ప్రయత్నించుచున్నారు ఆ ఉద్దేశ్యము అనుసరించి వారు దక్షిణాధిభాషలలో అట్టి గ్రంథములన్ని సమకూర్చ కొంచియున్నారు ఆంధ్ర దేశము తమిళనాడు కర్ణాటక కేరళ ప్రాంతములోగల ప్రచురణకర్తలు గ్రంథకర్తలు గురుదేవుకు సంబంధించిన గ్రంథములన్నిటిని ఒకప్రతి పైన తెలిపియున్న రవీంద్ర భవనమునకు పంపమని విన్నవించుచున్నాను

మరుపిళ్ల చిట్టిగారి 52 వ జన్మదినోత్సవం ఈనెల 27 వ జరపటానికి విజయవాడలో ప్రయత్నాలు జరుగుతున్నాయి

రేడియో

నవంబర్ 24 శుక్రవారం

విజయవాడ

ఉ 7-0 తెలుగున వార్తలు 7-15 చెంగైవైద్యనాథ భాగవతార్ రి 7-30 కంఠంపాట చిన అచ్చయ్య నాదస్వరం 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 గీతావళి

మ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1-0 చిత్రవాణి (రి) గృహప్రవేశం, లైలామజ్నూ, దేవత, కృష్ణప్రేమ, కీలుగుర్రం, పతంగ, మహాకవిదూర్, కవియత్ జామా, జమీందార్ 1-30 ఆంగ్లమున వార్తలు 1.40 హిందీలో వార్తలు 1 50 తెలుగున వార్తలు 2-0 పొరంగి నిలయ విద్యాంసులు. 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా 5-30 కంఠంపాట చిన అచ్చయ్య నాద స్వరం 6 0 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము. 6-20 భావగీతాలు 6-30 గ్రామీణుల కార్యక్రమం గ్రామ సంగీత చిన్నారుల బాయ నాదస్వరములు ప్రసంగం పోలవరపు రామచంద్రరావు హిమశైల, ఆధ్యాత్మము విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మామిడితోపులో కొర్కెలు, కథానిక గోరాశాస్త్రి 7-30 గీతమంజరి (రి) 7-45 కన్నడ ప్రసంగం 8 15 (ఎ)నలె 9 30 (బి)తెలుగు కోరినపాటలు (రి) 10 అన్నమాచార్యుల కీర్తనలు కె ముల్లి కార్జునరావు 10-30 ముగింపు

హైద్రాబాద్

ఉ 7 తెలుగున వార్తలు 7-15 పి. సుశీల ఆంగ్లమున వార్తలు 8 15 ఘజలీలు అబ్దుల్లా. 8-30 ఖయాల్ అమీర్ ఖాన్

మ 12 30 మంగళగానం (రి) 1 కాస్త్రీయ గీత్ (రి) 1 10 గేయమాల (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 వాద్యగోష్ఠి (రి). 1-50 తెలుగున వార్తలు

సా 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 పి సుశీల 6-45 గ్రామసీమ వ్యవసాయగోష్ఠి అధికాహారోత్పత్తి పర్వ విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము. 7 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ స్త్రీల కార్యక్రమం పంటపాటలు చేలకాలం స్కెచ్ పాములవాడు 8 15 ప్రపంచ రాజకీయాలు సమీక్ష ఎం వరసింగరావు 8-30 పి. సుశీల 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 దాస్ విభయాల్ ఉర్దూలో పాటకి 10 ఖయాల్ అమీర్ ఖాన్ 10-15 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ 7 వ్యాయామము. 7-30 పి. కె భాగీరథి 8 ఆంగ్లమున వార్తలు

మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహాకావ్యమండలి తమిళమున 1-30 ఆంగ్లమున వార్తలు 1.40 హిందీలో వార్తలు 1-50 సినీసంగీతం (రి), 2-10 (బి) నలె 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, తమిళమున 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్యసంగీతం (రి).

సా 5-30 జయలక్ష్మి జగన్నాథన్ 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానికప్రకటనలు, వాతావరణము ఆంగ్లమున 6 20 కుంభకోణం చక్రపాణి 7 గీతమంజరి (రి), 7-30 (బి) నలె 7 45 ఎస్ రామనాథన్ 8-15 కె సుబ్రహ్మణ్యం వీణ 9 ఆంగ్లమున వార్తలు 9-15 విశ్వవిద్యాలయాలకు ఆంగ్లమున ప్రసంగం 9-30 (బి) నలె 10.30 ముగింపు

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వార్తలు 7-15 మనక్కాల రంగనాథన్ (రి). 7-30 (ఎ) నలె

మ 12 కార్మికుల కార్యక్రమం. 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, మన దేశ పరిశ్రమలు, పండుదారు, ప్రసంగం కె సుబ్రహ్మణ్యం, శ్యాధులు, వ్యాప్తికారణములు వాతావరణము బలవ వైద్యునిప్రసంగం 1 గీతమాలిక (రి). 1-30 (ఎ) నలె 1-40 ఫిలిం గీతం (రి) అప్పాదేశీ, రత్నమాల, హాస్, I.50 తెలుగున వార్తలు 2 నయి ఖి నిలయవిద్యాంసుడు, 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వార్తా సమీక్ష, కి. సి రావు ప్రశ్నలు, జవాబులు ఎస్ కి రావు మయ్య 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, అమూల్య రత్నాలు పద్యాలు గోవేధికములు ప్రసంగం టి. ఎల్ నరసింహారావు పాఠకథ సింహము ఎలుగుబంటి వ్యాధులు శ్వాసకోశములకు సంబంధించిన వ్యాధులు వైద్యుని ప్రసంగం.

సా 5-30 (ఎ)నలె 6-20, పాయంసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం గ్రామ సంగీత చిన్నారుల బాయ నాదస్వరములు ప్రసంగం పోలవరపు రామచంద్రరావు హిమశైల, ఆధ్యాత్మము విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం మామిడితోపులో కొర్కెలు, కథానిక గోరాశాస్త్రి 7-30 గీతమంజరి (రి) 7-45 కన్నడ ప్రసంగం 8 15 (ఎ)నలె 9 30 (బి)తెలుగు కోరినపాటలు (రి) 10 అన్నమాచార్యుల కీర్తనలు కె ముల్లి కార్జునరావు 10-30 ముగింపు

హైద్రాబాద్

ఉ 7 తెలుగున వార్తలు 7-15 పి. సుశీల ఆంగ్లమున వార్తలు 8 15 ఘజలీలు అబ్దుల్లా. 8-30 ఖయాల్ అమీర్ ఖాన్

మ 12 30 మంగళగానం (రి) 1 కాస్త్రీయ గీత్ (రి) 1 10 గేయమాల (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 వాద్యగోష్ఠి (రి). 1-50 తెలుగున వార్తలు

సా 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 పి సుశీల 6-45 గ్రామసీమ వ్యవసాయగోష్ఠి అధికాహారోత్పత్తి పర్వ విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము. 7 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ స్త్రీల కార్యక్రమం పంటపాటలు చేలకాలం స్కెచ్ పాములవాడు 8 15 ప్రపంచ రాజకీయాలు సమీక్ష ఎం వరసింగరావు 8-30 పి. సుశీల 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 దాస్ విభయాల్ ఉర్దూలో పాటకి 10 ఖయాల్ అమీర్ ఖాన్ 10-15 ముగింపు

మీ ఓటు

మాతృరాజ్యాంగంక్రింద

రాష్ట్రశాసనసభ, కేంద్రశాసనసభలకు వోటర్లగా మీ పేర్లను నమోదు చేసుకోండి.

క్రింది అర్హతలను కలిగివున్నట్లయితే, స్థానిక ప్రాంతాలకు సంబంధించిన వోటర్ల జాబితాలలో మీ పేరును నమోదు చేసుకోవచ్చు.

(1) భారతదేశపు పౌరుడవై యుండాలి;

(2) 1950, మార్చి 1 వ తేదీనాటికి నీవయస్సు 21 సంవత్సరాలకు తక్కువ కాకుండా ఉండాలి.

(3) 1947 ఏప్రిల్ 1 వ తేదీ మొదలు, 1949 డిసెంబరు 31 వ తేదీ వరకు ఉన్న కాలంలో ఓటరుగా చేరదలచే ప్రాంతంలో నీవు 180 రోజులకు తక్కువ కాకుండా నివసించి వుండాలి.

ప్రాథమిక వోటర్ల జాబితాలు చెన్నపట్నములో కలెక్టర్ ఆఫీసులోను, జిల్లాలలో తాలూకా, సబ్‌తాలూకా ఆఫీసులలోను, స్థానిక సంస్థల ఆఫీసులలోను, రిజిస్ట్రేషన్ శాఖ ఆఫీసులలోను, పోలీసు స్టేషన్లలోను ప్రకటించబడివున్నవి పైన పేర్కొన్న మూడు వోటింగు అర్హతలు నీకు ఉండినూడా నీ పేరు వోటింగు జాబితాలలో లేనిచో ఈ జాబితాలు ప్రకటితమైన రోజునుండి 21 రోజులలోగా నీ పేరును వోటర్ జాబితాలో నమోదు చేయులనిందని దరఖాస్తు పెట్టుకో ఈ 21 రోజుల గడువు కాలములోనే, జాబితాలలోని వివరాలకు సంబంధించిన అభ్యంతరాలేమైనా ఉంటే వాటిని తెలియజేసుకోవలసి యుంటుంది. అభ్యంతరాలు గాని, ఆక్షేపణలు గాని యేమైనా వుంటే (అర్హతలు ఉన్నప్పుడు జాబితాలలో పేరు లేకపోయినా, పేరు లేదా ఇతర వివరాలలో సవరణలు అవసరమైనా) ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరుకు గాని సవరణాధికారికి గాని (మద్రాసులో అయితే కలెక్టరుకు, జిల్లాలలో అయితే రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు) వాటిని తెలియజేసుకోవలెను ఇట్టి ఆక్షేపణలను, అభ్యంతరాలను గ్రామాలలో అయితే గ్రామాధికారులకు లేదా రెవిన్యూ యిన్‌స్పెక్టరుకు, యితర ప్రాంతాలలోఅనగా స్థానిక సంస్థల ప్రాంతాలలో అయితే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు, మునిసిపాలిటీలలో అయితే మునిసిపలు కమిషనరుకు తెలియజేసుకోవలసి వుండును వోటర్ల జాబితాల ప్రతులు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ల వద్దను సవరణ అధికారులఆఫీసులలోనూ వెలకు లభించగలవు

ప్రధానఎన్నికాధికారి,

మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.

3 వ వారం

క్రిక్కిరిసిన ప్రేక్షక జనంతో

మద్రాసు శ్రీకృష్ణ & రాజకుమారి,

(త్రిరోజూ మూడు ఆటలు)

ఆంధ్ర, దత్తమండలములు, నైజాం, మైసూరు సంస్థానములలో నడుచుచున్నది.



ఆంధ్ర, దత్తమండలములు & నైజాం: పూర్ణ రిలీజు.

తమిళనాడు & మైసూరు సంస్థానము: తల్లం రిలీజు.